

శ్రద్ధాంజలి
పేద ప్రజల, కార్మిక వర్గాల నేత
మా మేన మామ
పల్లా సూర్యారావు గారి
మృతి మాకు తీరని లోటు... వారి
ఆత్మకు శాంతి కలగాలని
కోరుకుంటూ.......
గొల గాని రవి కృష్ణ (U.S.A.)



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




శ్రద్ధాంజలి
పేద వర్గాల ఆత్మ బంధువు,
ఉద్యమ నేత, మా పెద్దలు.
కీర్తిశేషులు పల్లా సూర్యారావు గారికి
ఘన నివాళులర్పిస్తూ..
నమ్మి అప్పారావు
ఏపీ స్టేట్ కోఆర్డినేటర్..
పూలే - అంబేద్కర్ రాజ్యాధికార సమితి



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 145 | ది.9-9-2026 | బుధవారం | పేజీలు : 4+8 | వెల : రూ.5/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 145 | Date : 9-9-2026 | Wednesday | Pages : 4+8 | Rs.5/- |


## సీపీఐ ఉద్యమాలకి ఊపిరి పోసిన మహానేత

# కామ్రేడ్ పల్లా సూర్యారావు

● నగర శ్రమజీవులకు కళ్ళు తెరిచినా, కళ్ళు మూసినా వారి జ్ఞాపకాలే ● యువతను ప్రోత్సహించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసిన మహా నేత కామ్రేడ్ సూర్యారావు

నింగికేగిన కమ్యూనిస్టు సీనియర్ నేత కామ్రేడ్ పల్లా సూర్యారావు






(యేమినేని వెంకట రమణ)

విజయవాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కార్మిక ఉద్యమనేత కామ్రేడ్ పల్లా సూర్యారావు(78) అయన స్వగృహంలో 2026, ఆగస్టు 28, శుక్రవారం తెల్లవారుజామున తన తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తె కలరు. అయ్యితే వారి కుమారుడు కొంతకాలం క్రితం అనారోగ్య కారణంతో మరణించారు. కామ్రేడ్ సూర్యారావు మరణవార్త తెలియగానే పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అయన భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళు లు అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ వారి అంతిమ సంస్కారంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా పలువురి నాయకులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

**యువజన నాయకుడిగా :** తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పల్లా సూర్యారావు చిన్ననాటి నుండే 1962వ సం.లో బాలలను, యువకులను సమీకరించి “బాలవిజ్ఞాన సమితి””” స్థాపించి, ఆటపాటలు, వైజ్ఞానిక కళలు నేర్పించి చైతన్యవంతులను చేసే ప్రోత్సాహించారు. సమాజంలో మంచి నడవడికను అలవరుస్తూ చిన్న నాటి నుండి ప్రజా సేవ చేసి యువజన నాయకుడిగా ప్రజలలో యువకిశోరం కామ్రేడ్ పల్లా సూర్యారావు మంచి పేరు తెచ్చుకున్నారు

**కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా :** 1964వ సం.లో విజయ వాడ, కొత్తపేట బ్రాహ్మణవీధి హిమసింగ్ బావి వంపుల సెంటర్ లో ఆవిర్భవించిన యువజన కార్మిక బృందం కమ్యూనిస్టు పార్టీ శాఖ, నాటి (3వ వార్డు)లో కామ్రేడ్ తమ్మా పోతరాజు గారు, కామ్రేడ్ ఉప్పలపాటి రామచంద్రరాజు ల స్ఫూర్తితో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. నాటి పాతబస్తీలో అరాచక శక్తులు రౌడీయిజం చేస్తూ సామాజిక ప్రజలను ఆర్థిక దోపిడీలు చేస్తూ ప్రజలను దోచుకొని పీల్చి పోయే సంఘ వ్యతిరేక శక్తులను కమ్యూనిస్టు పార్టీగా నడుంకట్టి, దోపిడీ మూలాలను ఎదుర్కొని, తనదైన శైలిలో తరిమికొట్టి ప్రజలకు జీవన రక్షణ కల్పించి ఆదుకొని సమాజ సేవకుడిగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ప్రజా నాయకుడు కామ్రేడ్ పల్లా సూర్యారావు పొందారు.

**బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నేతగా :** 1972వ సం.లో విజయవాడ నగరంలో తాపీ పని (భవన నిర్మాణం) పనులు చేసే కార్మికులను సమీకరించి, భేతన్న పరిధి, కార్మిక నేతలు, రావిళ్ళ కొండలరావు, ఓర్సు నరసింహారావు, యెడ్లకోటేశ్వరరావు , వాద్రా హనుమంతు, పల్లా అప్పలస్వామి తదితర నాయకుల స్ఫూర్తితో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ లో వేలాది కార్మికులను సంఘంలో చేర్చి దిశానిర్దేశనం చేస్తూ ఒక బలమైన కార్మిక శక్తిగా ఎదిగారు. కార్మిక హక్కుల సాధనకై బలమైన రూపాలతో సుదీర్ఘ పోరాటాలు నిర్వహించుట ద్వారా హక్కులు సాధించి, రక్షణ కల్పించి, విజయవాడ నగర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కార్మికుల హృదయాలలో నిలిచిపోయారు. పేద కార్మికులకు చేరగని ముద్ర వేసుకున్నరు భవననిర్మాణ కార్మిక నాయకుడు కామ్రేడ్ పల్లా సూర్యారావు.

**ఏఐటీయూసీ కార్మిక నాయకుడిగా :** 1978వ సంవత్సరంలో ఏఐటియుసి నాయకుడిగా, రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘానికి నాయకుడిగా ఎన్నికై కార్మికులకు ప్రభుత్వ పరంగా సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ పోరాటాలు నిర్వహించుట ద్వారా కార్మిక ప్రస్థానం సాగిస్తూ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర సంఘానికి కార్యదర్శిగా ఎన్నికై కార్మిక సేవ ఏఐటీయూసీ కార్మిక నేత కామ్రేడ్ పల్లా సూర్యారావు అందజేశారు.

**కార్పొరేటర్ గా :** 1981వ సం.లో విజయవాడ నగర పాలక సంస్థకు మొదటి సారి జరిగిన కార్పొరేషన్ ఎన్నికలలో 4వ డివిజన్ కు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా పార్టీ ఆదేశానుసారం పోటీ చేసి 1600 ఓట్ల మెజారిటీ తో అఖండ విజయం సాధించి ప్రజా ప్రతినిధిగా ప్రజల హృదయాలలో స్థానం సంపాదించి, ప్రజల కనీస అవసరాలకై ప్రధానంగా కొండ ప్రాంత ప్రజలకు పట్టా ఇవ్వటానికై, భూ ఆక్రమణ పోరాటం చేసి, ఇళ్ళు నిర్మాణం చేయించి కూడు-గూడు కల్పించి ఆదుకున్నారు. ఇళ్ళ పట్టాలు, రోడ్లు, త్రాగునీరు తదితర సౌకర్యములపై పోరాడి ప్రభుత్వ పరంగా తనదైన శైలిలో ఒప్పించి చిరస్థాయిగా ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న ప్రజల మనిషి కామ్రేడ్ పల్లా సూర్యా రావు ప్రజా హక్కుల, కార్మిక హక్కుల సాధనకై పోరాటాలు సాగిస్తూ, అంచెలంచెలుగా ఎదుగుతూ 1995వ సంవత్సరం లో సిపిఐ. విజయవాడ నగర సమితికి సహాయ కార్యదర్శిగా ఎన్నికై,, కార్యదర్శి కామ్రేడ్ కారంజి శేఖర్ బాబు కి సహచరు నిగా, ఏఐటీయూసీ నగర కౌన్సిల్ కి ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర నాయకునిగా ఎన్నికై, ప్రజా కార్మిక పోరాటాలు నిర్మించి అణగా రిన అభాగ్యులను ఆదుకుంటూ పోరాటాలతో సాగుతూ 20.8. 2006న సిపిఐ విజయవాడ నగర సమితికి కార్యదర్శిగా ఎన్నికైనారు.

**ఓ మనిషి మరణం కుటుంబ సభ్యులనే వేధనకు గురించేస్తోంది. మరొకరి మరణం బంధు వర్గాలు, స్నేహితులనూ మనోవేదనకు గురిచేస్తోంది. కొందరి మరణం ఆ వ్యక్తి కులస్తులు అందరికి తీరని లోటుగా ఉంటుంది. కానీ సిపిఐ నేత పల్లా సూర్యారావు మరణం మాత్రం కులమత భేదాలు లేకుండా నగర వాసులు, శ్రమ జీవుల హృదయాలను కలచి వేసింది. నగర ప్రజల మనో ఫలకాలపై దివంగత పల్లా సూర్యారావు సేవలు చెరిగిపోనీ ముద్ర వేశాయి.**

### ఏఐటీయూసీ, సిపిఐ కార్యకర్త 4 దశాబ్దాలకు పైగా ప్రజా సేవలో..

బిల్డింగ్ కార్మికుల హక్కుల పరిరక్షణకై బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడుగా కామ్రేడ్ పల్లా సూర్యారావు నిరంతరం శ్రమించారు. విజయవాడ నగరంలో సామాజిక దోపిడీదారుల చర నుండి పేద ప్రజలను రక్షించేందుకై, బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధనకై, కార్మిక హక్కుల పరిరక్షణకై 4 దశాబ్దాలకు పైగా ఎర్రజెండా చేపట్టి దోపిడీ వర్గాలను ఎదుర్కొని, ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదుర్కొని, మెడలు తిప్పనీ పోరాటాలు చేస్తూ లాఠీ దెబ్బలు తిని, జైలు జీవితం గడిపారు కామ్రేడ్ పల్లా సూర్యారావు. కమ్యూనిస్టు పార్టీ బ్యాన్ కొనసాగిన సమయంలో అండర్ గ్రౌండ్ వర్క్ చేసిన పల్లా సూర్యారావు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొంతకాలం నక్సల్స్ ఉద్యమంలో కూడా పనిచేశారు. విజయ వాడ నగరంలో 1948వ సంవత్సరంలో కామ్రేడ్ పల్లా కనకయ్య, కన్నమ్మ దంపతులకు నాలుగవ సంతానంగా పేద కుటుంబంలో జన్మించారు. తండ్రి పల్లా కనకయ్య విజయవాడ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, కామ్రేడ్ తమ్మా పోత రాజు గారి సహచరుడుగా, కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పేద ప్రజలను దోపిడీ వర్గాల నుండి రక్షించటానికి సాగించే పోరు బాటలో అనేక పోరాటాలు చేసి ప్రజలను ఆదుకున్నారు.

**పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అనే చందంగా కామ్రేడ్ పల్లా సూర్యారావు..** చిన్న నాటి నుండి కమ్యూనిస్టు భావాలు పుణికిపుచ్చుకొని, ఎర్రజెండా చేపట్టి ప్రజల పక్షాన నిలిచి, ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక, మహిళా విద్యార్థి, యువజనులను వేలాదిగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ బాటలో మలచి చైతన్యవంతులుగా తీర్చిదిద్ది నడిపించి ముందుకు సాగుతూ బిల్డింగ్ నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకై నిరంతరం కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఏఐటియుసి. కార్మిక నేత కామ్రేడ్ పల్లా సూర్యారావు శ్రమించారు. వారు చేసిన సేవలకు 10-9-2006న విజయవాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జరిగినఅభినందన సభలో భవన నిర్మాణ కార్మికులు అభినందనలు సమర్పిస్తూ అభినందనమ ందార మాల అందుకున్న ప్రజాబంధువు, కార్మిక నేత కామ్రేడ్ పల్లా సూర్యారావు. అయన సిపిఐ నగర కార్యదర్శిగా ఉన్న కాలంలో అనేక మంది యువతను ప్రోత్సహించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతానికి కృషి చేసారు. తెలుగు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమాలకు స్ఫూర్తిగా మార్చి పేద కార్మికుల వర్గాలకు, శ్రమజీవులకు అండగా నిలిచారు పల్లా సూర్యారావు. అంతటి దీశాలి, కార్మిక పక్షపాతి,అణగారిన వర్గాలకు అండగా నిలిచిన పల్లా సూర్యారావు మృతి, విజయవాడ నగర వాసులను కలచివేసింది. పల్లా సూర్యారావు సతీమణి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు పల్లా దుర్గమ్మ.. వీరు 1995-2000 మధ్యకాలంలో ఆనాటి 6వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై స్థానికంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సూర్యారావు తనదైన పంథాలో మంచి ప్రజా ప్రతినిధిగా పేరు పొందారు. అయన కార్యదర్శిగా ఉన్న కాలంలో అనేక మంది యువతను ప్రోత్సహించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతానికి కృషి చేసారు. కార్మిక నేత కామ్రేడ్ పల్లా సూర్యరావుకు నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర పార్టీ కంట్రోల్ కమిషన్ ఛైర్మెన్ జల్లి విల్సన్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్సులు ఆర్.రవీంద్ర, ఎస్.వెంకటసుబ్బయ్య, అంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రానాయక్, నగర పార్టీ సహాయ కార్యదర్సులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు,సిపిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబురావు, వి.ఉమామహేశ్వరరావు, డి.విష్ణువర్ధన్, బి.సత్తిబాబు,టిడిపి నాయకులు ఉమ్మడి చంటి, రాధాకృష్ణ, బోరా కనకారావు, వైసిపి నాయకులు పోతిన మహేష్, గౌరి, జనసేన నాయకులు మహాదేవు అప్పాజీ, మరుపిళ్ల రాజేష్ వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు వేలాది మంది సంఖ్యలో కృష్ణలంక స్మశానవాటిక వరకు సాగిన అంతిమయాత్రలో పాల్గొని తమ నేతకు కడసారి నివాళులు అర్పించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పల్లా సూర్యారావు మృతి కమ్యూనిస్టు లోకం ఒక మహనీయుని కోల్పోయిందని నివాళులర్పించారు.

# భాష్పాంజలి



మా కుటుంబానికి పెద్ద దిక్కుగా, మా అందరికీ ప్రేమ, ఆప్యాయత, ధైర్యం, మార్గదర్శకత్వం అందించిన మా కుటుంబ పెద్దను కోల్పోవడం మా కుటుంబానికి తీరని లోటు. మీరు మాకు అందించిన ప్రేమ, మీ ఆశీర్వాదాలు, మీరు చూపిన మార్గం, మీతో ముడిపడిన మధురమైన జ్ఞాపకాలు ఎప్పటికీ మా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. మీరు మా మధ్య లేకపోయినా, మీరు చూపిన మార్గం ఎప్పటికీ మాకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...
హృదయపూర్వక కన్నీటి నివాళి.

**కీర్తిశేషులు పల్లా సూర్యారావు గారు**

**భార్య :** పల్లా దుర్గాంబ, మాజీ కార్పొరేటర్

**కుమారుడు :** కీ.శే. పల్లా శరత్ బాబు - **కోడలు :** ఝాన్సీ లక్ష్మి

**అల్లుళ్లు - కుమార్తెలు :**
చొప్పా శ్రీరామచంద్రమూర్తి - సుజాత
నండ శ్రీనివాస్ - సుధా రాణి

**మనవరాళ్లు :**
రొంపిచర్ల రంగనాథ్ - యసుంధర
గార రాంబాబు - కవితారాణి
కల్లెపురం శ్రీకాంత్ - శ్వేత
వేంపల్లి మాలిక్ భాష - లీలా ప్రవల్లిక
పల్లా వెంకట సాయి అలేఖ్య


**మనమళ్లు :**
నండ మణికంఠ విహారి
కర్రి వెంకట సాయి ఈశ్వర్

**ముని మనమరాళ్లు :**
రొంపిచర్ల నిహారిక
రొంపిచర్ల జ్ఞాన ప్రసన్న
కల్లెపురం ఆద్య

**మునిమనవడు :**
వేంపల్లి అయాన్ మాలిక్

# అమృతమూర్తికి అశ్రుతాంజలి





మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం
అనురాగానికి చిరునామా.. మీ హృదయం
మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం.. నడిచిన ప్రతిదారి సదాశయం..
చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం.. మీరే మాకు మార్గదర్శి
ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి..
జీవనజ్యోతిగా ఆఖరి వరకు దారి చూపావు.. అలసి సొలసిపోయి..
విశ్రమించిన.. మీ పాదాలకు మా హృదయ నివాళులు అర్పిస్తూ..
మీ జ్ఞాపలతో ముందుకు సాగుతూ..
మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని
ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో.. మీ...

**కీర్తిశేషులు పల్లా సూర్యారావు గారు**

**మేనల్లుడు :**
గొలగాని రవికృష్ణ - విజయలక్ష్మి

**మేనకోడళ్ళు :**
బొట్టా శేషగిరిరావు (లేటు) - నాగమణి
వేమూరి కృష్ణ పరమాత్మ - పద్మావతి
కొండ్రు శ్రీనివాసరావు - ఉమాదేవి

మరియు **కుటుంబ సభ్యులు**

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 145 | ది.9-9-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 145 | Date : 9-9-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |

# అర్హత లేని టీచర్ల నియామకం చెల్లదు: సుప్రీంకోర్టు ఉత్తర్వులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** దేశంలో ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. అర్హత లేని వ్యక్తులను స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లు, ట్యూటర్లుగా నియమించడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి, జస్టిస్ మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా హక్కు చట్టం, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశిత కనీస అర్హతలు, టెట్ , నెట్ లాంటి అర్హత పరీక్షలు పాస్ కాని వారిని ఏ విద్యా సంస్థలోనూ ఉపాధ్యాయులుగా నియమించడానికి వీలేదని స్పష్టం చేసింది.

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం తగదు..** విచారణ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. అర్హత లేని వ్యక్తులను ఉపాధ్యాయులుగా ఎందుకు నియమిస్తున్నారు? ఇది భావి తరాల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సరైన అర్హతలు, పారదర్శకమైన పోటీ పరీక్షల ప్రక్రియ లేకుండా వెనుకదారులు పట్టి ప్రభుత్వ ఉద్యోగాల్లోకి, సబ్సిడరీ వ్యవస్థల్లోకి ఉపాధ్యాయులను తీసుకోవడాన్ని కోర్టు తప్పుబట్టింది. రాజ్యాంగం కల్పించిన అధికరణం 21ఏ ప్రకారం నాణ్యమైన విద్య ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని కోర్టు గుర్తుచేసింది. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారం నియామకాలు చేపడితే దేశ విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతింటాయని అభిప్రాయపడింది. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు లోబడి మాత్రమే జరగాలని గౌరవ సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.

# సరసమైన ధరల్లో నిత్యావసరాలు

- కిలో ఉల్లి రూ.32లకే అందించేలా ఏర్పాటు
- 115 రైతు బజార్లు, మొబైల్ కౌంటర్ల ద్వారా విక్రయాలు
- చౌకడిపోల్లో రాయితీపై కందిపప్పు, పామాయిల్
- 10 శాతం నూకలు బియ్యం నమూనా దేశవ్యాప్తంగా అమలు
- ఖరీఫ్ ధాన్యం సేకరణ పక్కాగా అమలు
- రెండు రోజుల ఢిల్లీ పర్యటన అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** బహిరంగ మార్కెట్ లో నిత్యావసర ధరలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంచేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కిలో ఉల్లి పాయలను రూ.32లకే అందించేందుకు సిద్ధమవుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 115 రైతు బజార్లు, అలాగే మొబైల్ కౌంటర్ల ద్వారా ప్రజలందరికీ ఉల్లి రాయితీ ధరకే అందిస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. కేంద్ర పౌర సరఫరాల శాఖ, నేషనల్ కో ఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్.సి.సి.ఎఫ్.) అధికారులతో జరిగిన వరుస భేటీల్లో రాష్ట్రానికి రాయితీ ధరల్లో ఉల్లిని, కందిపప్పు, పామాయిల్ ను అందించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన అనంతరం మంగళవారం సాయంత్రం మంత్రి ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “ ఎల్ నినో పరిస్థితుల పేరు చెప్పి, ఇతరత్ర కారణాలతో బహిరంగ మార్కెట్లో ధరలు పెరిగిన మాట వాస్తవమే. ఇలాంటి సమయాల్లో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచేలా పనిచేస్తున్నాం. ముఖ్యంగా నిత్యావసర ధరలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడాం. కేంద్ర ధరల స్థిరీకరణ నిధులు (పి.ఎస్.ఎఫ్) లతో రాయితీపై కిలో ఉల్లిపాయలు రూ.32లకే వచ్చే వారం నుంచి రాష్ట్ర ప్రజలకు అందించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని రైతు బజార్లతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచించిన విధంగా మొబైల కౌంటర్ల ద్వారా ఉల్లిపాయలను తక్కువ ధరలకే రాష్ట్రంలో విక్రయిస్తాం. ఉల్లిపాయలతో పాటు కందిపప్పును రాయితీపై 1.20 లక్షల మెట్రిక్ టన్నులు, పామాయిల్ 86,400 కిలో లీటర్ల పామాయిల్ ను రాయితీ ధరలకే రాష్ట్రంలోని 1.46 లక్షల కుటుంబాలకు చౌకధరల డిపోల ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తాం. బహిరంగ మార్కెట్ ధరల కంటే 30 శాతం తక్కువ ధరలకే నాణ్యమైన నిత్యావసర సరకులు అందుకోవడం సామాన్యులకు ఊరటనిస్తుంది. కిలో కందిపప్పు ప్రతి కార్డుదారుడికి అందిస్తాం. కేంద్ర ధరల స్థిరీకరణ నిధిని ఉపయోగించుకొని రాష్ట్రానికి తగిన విధంగా సహకరిస్తున్న కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**రాష్ట్ర నమూనా దేశానికే మోడల్ అయింది..** చౌక డిపోల ద్వారా ప్రజలకు అందించే బియ్యంలో నూకలు 10 శాతానికి తగ్గించి ఇవ్వడం ద్వారా బియ్యం వినియోగం పెరుగుతుందని భావించి, ఆ విధానాన్ని రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా విజయవంతంగా అమలు చేశాం. దీన్ని కేంద్రం అన్ని రాష్ట్రాల్లోనూ ప్రజా పంపిణీలో అమలు చేసేలా వచ్చే నెల నుంచి ఆదేశాలు ఇవ్వనుంది. బియ్యం వినియోగం పెంచడానికి రాష్ట్రంలో అనుసరించిన మార్గాన్ని కేంద్రం అమలు చేయడం రాష్ట్రానికి గర్వకారణం. 30 ఏళ్ల పీడీఎస్ బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇదో పెద్ద మార్పు కింద భావించాలి. రాష్ట్ర ప్రభుత్వ సమర్ధంగా అమలు చేస్తున్న విధానం దేశమంతటికీ ఆదర్శం కావడం ఆనందంగా ఉంది. ప్రజా పంపిణీ మరింత బలోపేతం అయ్యేందుకు ఇది చక్కగా ఉపయోగపడుతుంది.

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో**
OS No : 101 / 2023
Between :
Canara Bank, Nidamanuru Branch,Vijayawada.
Rep by its Asst. Manager Naren Krishna Ganji
---------Plaintiff
And
1) Shaik Jani Rahiman S/o Basha R/o D.No. 42-2-64, Ajit Singh Nagar, Vijayawada – 520015.
2) Baram Narasimha Rao S/o Srinivasa Rao R/o D.No. 43-137-6A, Yard Road, Ajit Singh Nagar, Vijayawada – 520015
---------Defendants
పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై రూ. 3,00,065.81/- పైసలకు మరియు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది.23-09-2026వ తేదిన ఉదయం 10.30గం॥లకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఇట్లు
**దాసు త్రివిక్రమ వ్యాసు**
వాది బ్యాంకు తరపు న్యాయవాది
స్వామి వీధి, గాంధీనగర్, విజయవాడ–3
సెల్ నెం: 6281451118
విజయవాడ
తేది : 07-09-2026

IN THE COURT OF THE XII ADDL DISTRICT JUDGE AT VIJAYAWADA
A.S.NO : 26 / 2021
Between :
Kavuluri Nagendra
--------Appellant
AND
Ravi Krishna Kumari
--------Respondent
రెస్పాండెంట్ :–
Ravi Krishna Kumari,
W/o Rama Mohan Rao,
Aged about 53 Years,
Properties, R/o Kanuru Village, Penamaluru Mandal, Krishna Dt.
పై నెంబరు అప్పీలు ప్రొసిడింగ్స్‌లోనూ, I.A.No.171/2021 పిటీషన్‌లోనూ రెస్పాండెంట్‌కి అప్పీలేంట్ పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు ది. 24-09-2026వ తేదీన ఉదయం గం॥ 10.30ని॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు అప్పీలు మరియు I.A.No.171/21 ప్రొసీడింగ్స్ మీ పరోక్షమందు తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**
**వాయిదా తేదీ : 24-09-2026**
ఇట్లు
**I. Venkateswara Rao**, B.com., B.L.,
**I. Vikram Kumar**, B.A., B.L.,
**Advocates**
**# 29-27-66, Suryanarayana Street, Suryaraopet, Vijayawada-520 002.**
**Cell No : 9848150815, 9502368338**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టులో**
E.A.No. 32 / 2026
in E.P. No. 76 / 2024
in O. S. No. 494 / 2022
Between :
1) పుప్పాల చిన నరసింహారావు (Died)
2) పుప్పాల చిన కనకారావు
-----పిటీషనర్స్ / D.Hrs
మరియు
గమిని నాగ ఆంజనేయులు
-----రెస్పాండెంట్ / J.Dr
To., రెస్పాండెంట్ /J.Dr :
గమిని నాగ ఆంజనేయులు, S/o. కోటేశ్వరరావు, R/o. కాకర్లమూడిగ్రామం, పెదనమండలం.
పైనెంబరు పిటీషన్ లో రెస్పాండెంట్/J.Dr అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 21.09.2026నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకు పైకోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.
**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
సోడిశెట్టి బాలాజీరావు
న్యాయవాది, మచిలీపట్నం
సెల్ :98493 70491

**SUIT SUMMONS**
**IN THE COURT OF I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
O.S. 333 / 2022
BETWEEN :
State Bank of India, RACPC-1, Vijayawada
Vijayawada rep by its chief manager ----Plaintiff
And
Thota Ramachandra Rao son of Sankaraiah, flat No. TF-2, Lakshmi Narasimha Residency, BMPS Road, Prasadampadu, Vijayawada rural
----Defendant
Defendant take suit summons in the above suit filed against you by the Plaintiff for the recovery of loan amount of Rs. 2,53,527/- under loan account No. 34474413165 and the suit stands posted to 17-09-2026 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows.
// By Order //
**T.V.N.VASUDEVA RAO**
Advocate for Plaintiff

# వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

# -ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం
- ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచన
- 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**అమరావతి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్ధంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపునిచ్చారు. రెండోరోజు లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.

**ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..** ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ‘సంజీవని’ ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

# విజయానికి అభిరుచి, కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణే కీలకం: మంత్రి అజారుద్దీన్

- హైదరాబాద్‌లో నూతన మైనారిటీ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ప్రారంభం




**హైదరాబాద్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులు, యువతకు అందిస్తున్న విద్యా మరియు కెరీర్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, అభిరుచి, కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదలతో విజయాన్ని సాధించాలని మైనారిటీస్ వెల్ఫేర్ అండ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పిలుపునిచ్చారు. ఇందిరా ప్రియదర్శిని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మైనారిటీ స్టడీ సర్కిల్ మరియు కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ను మంత్రి అజారుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనారిటీ యువతకు విద్య, పోటీ పరీక్షల సన్నద్ధత, కెరీర్ మార్గదర్శకత్వం అందించేందుకు ఈ కేంద్రం ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. కేంద్రం ఏర్పాటును పూర్తి చేయడంలో కృషి చేసిన మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ అధికారులను, ముఖ్యంగా డైరెక్టర్ తారిఖ్ అన్వర్ను మంత్రి అభినందించారు. ప్రభుత్వం అవసరమైన సదుపాయాలు, అవకాశాలను కల్పించిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకుని జీవితంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ఇప్పుడు విద్యార్థులదేనని అన్నారు. “ఏదీ ఉచితంగా రాదు.

**SUIT SUMMONS**
**IN THE COURT OF I ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) : VIJAYAWADA**
O.S. 437 / 2021
BETWEEN :
State Bank of India, RACPC-1, Vijayawada
Vijayawada rep by its chief manager ----Plaintiff
And
Verella Rekha wife of Anil Kumar, D.No. 26-41, Flat No. 304, 3rd floor, B-block, Excellent enclave, Yanamalakuduru, Vijayawada ----Defendant
Defendant take suit summons in the above suit filed against you by the Plaintiff for the recovery of loan amount of Rs. 5,24,300/- under loan account No. 36320234199 and the suit stands posted to 06-10-2026 for your appearance, at 10.30 A.M., before this Hon'ble Court on that day. Else next step follows.
// By Order //
**T.V.N.VASUDEVA RAO**
Advocate for Plaintiff

**CHANGE OF NAME**
I, JANCY JOHN (Old name) W/o DAVID JOHN PILLI, Residen of H.No.2-146-1A, INDIRA COLONY, PAKKA BUGLOW ROAD, NUZVID, ELURU (DT) AP. PIN-521201
I have Changed My Name as JANCY DAVID PILLI (New Name) W/o DAVID JOHN PILLI. Hereafter my name is known as JANCY DAVID PILLI (New name) W/o DAVID JOHN PILLI

# వదినను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు

**విజయవాడ లీగల్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** వదినను హత్య చేసిన కేసులో పటమట, రెల్లి కాలనీకి చెందిన బంగారు హరి(42)పై నేరం ఋజువైనందున, నిందితునికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయలు జరిమా నా విధిస్తూ గౌరవ మహిళా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి రాజేశ్వరి గారు తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే .... ఫిర్యాదిరాలైన యర్రంశెట్టి లక్ష్మికి ఇద్దరు కుమార్తెలు. వారిలో పెద్దకుమార్తె అయిన బంగారు దుర్గకు సుమారు 20 సంవత్సరాల క్రితం సమీప బందువుకు ఇచ్చి వివాహం చేసినారు. చిన్న కుమార్తెను కూడా పెద్ద కుమార్తె భర్త కుటుంబంలోని వ్యక్తికి ఇచ్చి వివాహం చేసినారు. పెద్ద కుమార్తె బంగారు దుర్గా (హతురాలు) సుమారు మూడు సంవత్సరాల క్రితం తన భర్తతో మనస్పర్థల కారణంగా పిల్లలతో కలిసి విడిగా ఉంటుంది. ఈ క్రమంలో చిన్న కుమార్తె భర్త ముద్దాయి బంగారు హరి ఆమెతో చనువుగా ఉండటాన్ని గమనించిన ఫిర్యాదిరాలు వారిని మందలించింది. అప్పటి నుండి హతురాలైన దుర్గా, ముద్దాయి బంగారు హరితో దూరంగా ఉంటుంది. తనని దూరం పెట్టడం ఇష్టం లేని ముద్దాయి హరి హతురాలిపై కోపం పెంచుకుని 2024 జనవరి 30వ తేదీ మధ్యాహ్న సమయంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న దుర్గను తన వెంట తెచ్చుకున్న చాకుతో గొంతు కోసి చంపినాడు. ఫిర్యాదిరాలి యిచ్చిన ఫిర్యాదుపై అప్పటి పటమట ఇన్‌స్పెక్టర్ డి.కె.ఎన్. మోహన్ రెడ్డి దర్యాప్తు చేసి సిబ్బందితో కలిసి 2024 ఫిబ్రవరి 13వ తేదీన నిందితుని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేశారు. ప్రాసి క్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. జ్ఞానాంబ, సి.యమ్.ఎస్. ఇన్‌స్పెక్టర్ జగదీశ్వరరావు, ప్రస్తు త పటమట ఇన్‌స్పెక్టర్ పవన్ కిషోర్, సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 9 మంది సాక్షుల ను విచారిం చారు. విచారణలో నిందితునిపై నేరం ఋజువై నందున గౌరవ న్యాయమూర్తి పైవిధంగా తీర్పునిచ్చారు.

# మెగాస్టార్ చిరంజీవి కుమార్తెకు ఏపీలో కీలక పదవి.. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ!



**అమరావతి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి పెద్ద కుమార్తె, ఫ్యాషన్ డిజైనర్, సినీ నిర్మాత సుస్మితకు మరో అరుదైన గౌరవం దక్కింది. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితురాలిగా ఆమెను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యదర్శి కన్నబాబు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్యత ద్వారా సుస్మిత ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయ సమగ్ర అభివృద్ధి, దసరా నవరాత్రులు వంటి ప్రత్యేక ఉత్సవాల నిర్వహణలో తనవంతు క్రియాశీలక సూచనలు, సేవలు అందించనున్నారు. మరో వైపు మెగా కుటుంబం నుంచి ఇప్పటికే ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు పనిచేస్తున్నారు. ఇప్పుడు ఇంద్రకీలాద్రి ట్రస్ట్ బోర్డులోకి సుస్మిత కొణిదెల ఆహ్వానిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా.. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా చిరంజీవి సతీమణి కొణిదెల సురేఖను నియమించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కొన్ని భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**పేరు సవరణ ప్రకటన**
నేను, గుంజా నరసింహారావు, శ్రీ అంజనేయులు గారి కుమారుడను, మచిలీపట్నం, కృష్ణా జిల్లా నివాసిని. నా ఆధార్ కార్డులో నా పేరు పొరపాటున “గుంజా పెద నరసింహారావు (GUNJA PEDA NARASIMHA RAO) అని నమోదు చేయబడింది. అయితే, నా సరైన మరియు అసలు పేరు “గుంజా నరసింహారావు (GUNJA NARASIMHA RAO) మాత్రమే అని ఇందుమూలంగా తెలియజేయుచున్నాను. ఇకపై అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, చట్టబద్ధ మరియు ఇతర రికార్డులు, పత్రాలు, లావాదేవీలలో నా పేరు “గుంజా నరసింహారావు (GUNJA NARASIMHA RAO) గా మాత్రమే పరిగణించవలసిందిగా తెలియజేయుచున్నాను.
**-గుంజా నరసింహారావు**

## గత పదమూడు సంవత్సరాల నుంచి ప్రమాదకరంగా ఉన్న సమస్యకు పరిష్కారం



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** పశ్చిమనియోజకవర్గంలో 53వ డివిజన్ పరిధిలో కాటుపల్లి వారి వీధిలో గత పదమూడు సంవత్సరాల నుంచి ప్రమాదకర స్థితిలో ఇంటిపై వాలి ఉన్నటువంటి కరెంట్ స్తంభం విషయం శాసనసభ్యులు సుజనాచౌదరి దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి విజయవాడ టౌన్ ఈఈ కొండలరావు తో మాట్లాడి ఉచితంగా స్తంభం మార్పు చెయ్యడం జరిగింది. దశాబ్ద కాలంగా స్థానిక ప్రజల ఇబ్బందిని శాసనసభ్యులు సుజనాచౌదరి దృష్టికి తీసుకెళ్ళిన తక్షణం సమస్య పరిష్కారానికి కృషి చేసిన శాసనసభ్యులు సుజనాచౌదరి కి, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కి, టౌన్ ఈఈ కొండలరావు కి, కొత్తపేట ఏఈ కి ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిన అచ్యుతరావు, 47వ డివిజన్ తెలుగుదేశం నాయకులు నాగోతి రామారావు, పోతినేడి లోకేష్, 53వ డివిజన్ జనేసేన అధ్యక్షులు పులిచేరి రమేష్, సుజనా మిత్ర పొట్నూరి పూర్ణిమ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబర్చిన 'శ్రీ అగస్త్య' విద్యార్థి



**కాకినాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :**గత నెల 24 25, 26 తేదీల్లో తిరుపతిలో జరిగిన బాస్కెట్ బాల్ పోటీలలో కాకినాడ జిల్లా అండర్-17 గ్రూపులో రన్నర్స్ గా నిలిచారు నిలిచింది. ఎన్టీఆర్ జిల్లాతో జరిగిన హోరాహోరీ పోటీ లో రన్నర్స్ గా నిలవడం జరిగింది. ఈ సంధర్భంగా కాకినాడ కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో బాస్కెట్బాల్ క్రీడాకారుల తరపున శ్రీ అగస్త్య జూనియర్ కాలేజ్ లో సీనియర్ ఎంపీసీ విద్యార్థి ఎస్. దీపేష్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిరా ప్రసాద్, ఐఏఎస్ చేతుల మీదుగా జ్ఞాపకను అందుకున్నాడు. ఈ సందర్భంగా దీపేష్ ను కలెక్టర్, డి ఎస్ డి ఓ సతీష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్, హాకీ కోచ్ రవి రాజ్, ఇతర క్రీడా శాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సహా క్రీడాకారుడు చరణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ అగస్త్య జూనియర్ కాలేజ్ గాంధీనగర్ క్యాంపస్ లో ప్రిన్సిపల్ చక్రవర్తి, శ్రీ అగస్త్య విద్యాసంస్థల కోఆర్డినేటర్ అల్లు మల్లు ఏలియాలు దీపేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు విద్యతోపాటు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే శ్రీ అగస్త్య విశ్వక్ క్యాంపస్ వద్ద మినీ క్రికెట్ స్టేడియం మాదిరిగా ప్రత్యేక మైదానాన్ని, అలాగే పోస్టల్ కాలనీలో గల శ్రీ అగస్త్య వశిష్ట క్యాంపస్ లో ప్రత్యేక క్రీడామైదానాన్ని ఏర్పాటు చేశారన్నారు.

## సెప్టెంబర్ 15వ తారీకు లోపు రైతులందరు పంట నమోదు చేయించుకోవాలి

– బంటుమిల్లి వ్యవసాయ అధికారి..




**కృత్తివెన్ను,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మలపరాజు గూడెం, పెదతుమ్మిడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగినది. ఖరీఫ్-2026 కు సంబంధించి ఇ -పంట మరియు ఇ -కేవైసీ నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 15 లోపు రైతులందరూ తప్పనిసరిగా చేసుకోవాలని,వ-పంట మరియు ఇ -కేవైసీ నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకములలో అర్హత వచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నూరున్నీసా గ్రామ రైతులు,వ్యవసాయ సహాయకులు మౌనిక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## శవయాత్రకు దారిఏర్పాటు చేయండి సారు!.

● చనిపోయినోడి స్వర్గప్రాప్తి ఏమోగాని కాటికి మోసేవాడికి నరకం కనిపిస్తుందని లింగారెడ్డి పాలెం గ్రామస్తుల ఆవేదన ● జాతీయ నేతలు పుట్టిన అవనిగడ్డ నియోజకవర్గంలో ఈ దుస్థితి రాష్ట్రంలో ఎక్కడ ఉండదు. ● ఇది లింగారెడ్డి పాలెం గ్రామస్తుల ఆవేదన



**కోడూరు,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** కోడూరు మండలం లింగారెడ్డి పాలెం గ్రామం స్మశాన వాటిక దుస్థితి ఇది. జీవితమంతా ఎలా బతికినా కాటికి నడిచే నాలుగు అడుగుల దారైనా సవ్యంగా ఉండేలా ఏర్పాటు చేయాలని లింగారెడ్డి పాలెం గ్రామస్తులువేడుకుంటున్నారు. లింగారెడ్డి పాలెం గ్రామస్తులకు స్మశానా వాటికి కి వెళ్ళే దారిలేక ముళ్ళ పొదలతో రోడ్డు మొత్తం కొమ్మకు పోయాయని, వర్షం పడితే ఇక చెప్పడానికి మాటలు సరిపోవు. ఎన్నికల సమయంలో ఇరువురు నేతలు చేసిన వాగ్దానం నీటిమేద రాతలుగా మాయమైపోయాయని ఆవేదన చెందుతున్నారు . సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తా చాటాలి: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

● అమలాపురంలో ఘనంగా జనసేన పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం

● పాల్గొన్న ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాసు, గిడ్డి సత్యనారాయణ, నేత బండారు శ్రీను



**అమలాపురం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తన పూర్తి సత్తా చాటి, ఘన విజయం సాధించాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని స్థానిక 'శుభగృహ' హోటల్లో అమలాపురం పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ నిర్వహణ కమిటీ సమావేశం మంగళవారం ఘనంగా జరిగింది. జనసేన పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు, పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, కొత్తపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండారు శ్రీను ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గతంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను, అహర్నిశలు శ్రమిస్తూ నేడు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత ఉపము ఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కే దక్కుతుందని కొనియా డారు. పార్టీ ప్రస్తుతం పూర్తి స్థాయిలో బలోపేతమైందని, రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మన సత్తా చూపించి తీరాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, ఆలోచనల మేరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. కూటమి ధర్మం ప్రకారం, ఏ పార్టీకి ఎక్కడ బలం ఉంటే అక్కడ ఆయా అభ్యర్థులు పోటీ చేసి విజయకేతనం ఎగరేసేలా పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని స్పష్టం చేశారు.. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలంగా ఉన్న స్థానాల్లో తప్పకుండా పోటీ చేస్తుందని, ఇందుకు పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో అమలాపురం పార్లమెంట్ పరిధిలోని జనసేన ముఖ్య నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, నల్లా శ్రీధర్,ఆకుల బుజ్జి. అయితా బత్తుల ఉమామహేశ్వరరావు, లింగోలు పండు, ఏడిద శ్రీను,కంచిపల్లి అబ్బులు. సుధా చిన్న ,కంకిపాటి వీరబాబు, తిక్కిరెడ్డి శ్రీనివాస్. పిండి రాజా, రవణం వేణుగోపాలరావు పాల్గొన్నారు..

## మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా "సుజనా ఫౌండేషన్" ఉచిత వైద్య సేవలు





**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మహిళల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలోని "సుజనా ఫౌండేషన్ " ఉచిత ఆరోగ్య శిబిరాలను విస్తృతంగా నిర్వహిస్తోంది.. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతల నడుమ మహిళలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వాటిని అధిగమించడానికి వారిలో హెల్త్ అవేర్నెస్ పెంచడానికి "సుజనా ఫౌండేషన్" ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతున్నాయి.. మంగళవారం చిట్టినగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వరుసగా ఐదో మంగళవారం గర్భిణీల కోసం మరియు అంగన్వాడి కార్యకర్తల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గర్భిణీలకు ఉచిత మొబైల్ 2 డి ఎకో హెల్త్ స్క్రీనింగ్ లను నిర్వహిస్తూ శిశువు పెరుగుదలను పర్యవేక్షిస్తూ తల్లి ఆరోగ్యాన్ని అంచనా వేస్తూ ముందస్తు ప్రాణాంతక సమస్యలను నివారిస్తున్నారు.. మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా సాయంత్రం వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో 20 మంది గర్భిణీలకు 2 డి ఎకో మాటర్నల్ కార్డియాక్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు మరియు 47 మంది అంగన్వాడి కార్యకర్తలకు జనరల్ ఫిజీషియన్స్ వైద్య సేవలందించారు. డాక్టర్ పి మౌనిక , 2డి ఎకో టెక్నీషియన్ భాను ,వైద్య సేవలు అందించి గర్భిణీలు ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సుజనా ఫౌండేషన్ సిబ్బంది, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు ఈ వైద్య శిబిరంలో తమ సేవలందించారు..

# సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

● బిజెపి ఎన్ టి ఆర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ పిలుపు





**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో బిజెపి ఎన్ టి ఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ, రాబోయే కొద్ది రోజుల్లో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, కేంద్రంలో నూ రాష్ట్రంలోనూ ఒకే ప్రభుత్వం ఉంటే వచ్చే అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు, మూడు పార్టీల నాయకుల సమన్వయ సహకారంతో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు, అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకూ "సేవా సంకల్ప్ అభియాన్" పేరుతో జాతీయ ఉ రాష్ట్ర పార్టీలు ఇచ్చిన సేవా కార్యక్రమాలు, మోదీ జన్మదిన కార్యక్రమాలను చేస్తూ ప్రజలకు చేరువ అయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఎన్ టి ఆర్ జిల్లా అభివృద్ధిలో సింహభాగం సహకారం అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ఎన్ టీఆర్ జిల్లా భారతీయ జనతా పార్టీ ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు, ఈ కార్యవర్గ సమావేశములో రాష్ట్ర కార్యాలయ ఇంచార్జ్ ఉ హైకోర్ట్ బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు, ప్రోగ్రాం కన్వీనర్ పాతూరి నాగభూషణం, అధికార ప్రతినిధులు సాదినేని యామిని ,రవీంద్ర రెడ్డి, అదిశేషు, రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్ వి సుబ్బయ్య , పోతంశెట్టి నాగేశ్వర రావు, లాకా వెంగళ్ రావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోలపల్లి గణేష్, పిట్టల గోవింద తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు



**విజయవాడ పశ్చిమ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో దోమల నియంత్రణకు విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం సత్యనారాయణపురం మధ్యకట్ట ప్రాంతంలో బయాలజిస్ట్ సూర్యకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను బోట్ల సహాయంతో తొలగించడంతో పాటు, కాలువ గట్లపై యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహించారు. దోమల వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన మందులను పిచికారీ చేశారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ, నగరంలో దోమల నియంత్రణ కోసం నిరంతరం యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఫాగింగ్, యం ఎల్ ఆయిల్ స్ప్రేయింగ్, కాలువల్లో పూడికలు తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు.అలాగే ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బందర్, ఏలూరు, రైవస్, బుడమేరు కాలువ తదితర ప్రాంతాల్లో తేలియాడే వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపు డెక్కలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి దోమల నివారణలో నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్ లు ఇస్తుంటే, వైయస్సార్ సిపి పార్టీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టుంది- పిన్నెంటి



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఒకవైపు 6 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణం మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరం నిర్మాణం ఇంకోవైపు గూగుల్ డేటా సెంటర్ కియా కార్ల పరిశ్రమ వంటి అంతర్జాతీయ కంపెనీల ఏర్పాటు లతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే ఓర్వలేక కుళ్ళుమోతు వైసీపీ పార్టీ నాయకులు తమకున్న బులుగు మీడియా పెయిడ్ మీడియా పెయిడ్ యూట్యూబ్ ఛానల్స్ మీడియా ద్వారా కూటమి ప్రభుత్వం పై ఎంత విషం చిమ్ముతున్న కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ పరిపాలన ముందు అవేమి పనికిరాక అల్లాడుతున్న ఈ తరుణంలో ఒకవైపు స్థానిక ఎన్నికలు గొడ్డలి పార్టీ నాయకులకు తలకు మించిన భారంలా మారి ఆ పార్టీ మాజీ మంత్రులే పోటీకి విముకత చూపుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం కొత్త లబ్దిదారులకు సైతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు ఇ వ్వడానికి శ్రీకారం చుట్టడం గొడ్డలి పార్టీ నాయకులకు మింగుడు పడటం లేదని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా అయన మీడియా తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చెయ్యడం అమరజీవి జలధార ద్వారా వేల గ్రామాలకు నిరీవ్వడం, మెగా డి ఎస్ స్సి ద్వారా 16000 పై చిలుకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇ వ్వడం గొడ్డలి పార్టీ నాయకులకే కాదు పార్టీ అధ్యక్షుడికి సైతం నిద్ర పట్టని పరిస్థితి నెలకొందని బాబాయ్ గొడ్డలి పోటు హత్య విషయంలో, నకిలీ మద్యం విషయంలో ఈడీ అధికారులు దిగడంతో పాదాల యాత్ర చేస్తానన్నా పరదాల రెడ్డి ని పట్టుకుపోయి ఏ అండమాన్ జైల్లో వేస్తారో అర్ధం కాక గజ్జల బ్యాచ్ కూ వణుకుతున్నారు అని పిన్నెంటి రత్తయ్య అన్నారు. పాపం ఈ సారి 11 రెడ్డి కోసం పాదయాత్ర చేయడానికి చెల్లెలు కూడా లేదని 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాత గొడ్డలి పార్టీ కాల గర్భంలో కలిసిపోవడం ఖాయమని పిన్నెంటి రత్తయ్య అన్నారు.......

## 14 అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన "సీఎంసి" అధికారులు




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** అనధికార నిర్మాణాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. భవన నిర్మాణ నిబంధనల అమలులో భాగం గా మంగళవారం మూడు జోన్ల పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న 14 నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. మరో 3 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు. జోన్‌ల వారీగా శేరిలింగంపల్లి జోన్‌లో 5, కూకట్‌పల్లి జోన్‌లో 4, కుత్బుల్లాపూర్ జోన్‌లో 5 నిర్మాణాలను కూల్చివేశారు. అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల వరకు నిర్దేశిత విధానాలను అనుసరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## కొప్పినీడికి సన్మానాల వెల్లువ




**కృత్తివెన్ను,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 201 గవర్నర్ వాకర్ వడుపు గోపి గారి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొప్పినీడి సూర్యప్రకాష్ ను ఘనంగా సత్కరించడం జరిగింది ఆయనతోపాటు సుమారు 80 మంది అత్యుత్తమ సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులకు శాలువ,పూలమాల, మేమెంటో ప్రశంసా పత్రము నూతన వస్త్రములు బహుకరించి అత్యంత వైభవంగా డాక్టర్స్ చీడే సత్యనారాయణ కళాశాల ఆడిటోరియంలో గోపి గారు గురువుల పట్ల తనకున్న ప్రేమాభిమానాలు చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సూర్య ప్రకాష్ సేవలను కొనియాడారు.

## కల్యాణ మడపం పై రూము నిర్మాణానికి శంకుస్థాపన




**కోడూరు, సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** విశ్వనాథపల్లి శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంపై అదనపు గది నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. దాత వేమూరి మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ఆలయ అర్చకులు ఘంటసాల పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ తోట వెంకట సూర్య నరసింహారావు, ఈవో వీర వెంకట మోహన్ రావు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో లింగారెడ్డిపాలెం విద్యార్థుల ప్రతిభ



**కోడూరు,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** లింగారెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనపరచినట్లు పాఠశాల హెచ్ఎం శివరాం ప్రసాద్ తెలిపారు. సోమవారం భారతీయ బీమా సంస్థ 70 వార్షికోత్సవ సందర్భంగా నియోజకవర్గస్థాయిలో వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో లింగారెడ్డి పాలెం పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో 9వ తరగతి విద్యార్థిని షేక్ సబిహానూర్ ద్వితీయ స్థానం, వక్తృత్వంలో 8వ తరగతి విద్యార్థిని బెల్లంకొండ అక్షర తృతీయ స్థానం, చిత్రలేఖనంలో కారంకి శశిప్రియ కన్సోలేషన్ బహుమతి సాధించారు. విజేతలు బ్రాంచ్ మేనేజర్ హరికృష్ణ బహుమతులు అందజేశారు.

## జాతీయ స్థాయి కరాటే లో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ...



**కృత్తివెన్ను,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఆదివారం పుష్పరాజ్ కన్వెన్షన్ హాల్ కర్నూలు ఆంధ్ర ప్రదేశ్ నందు గోజు రియు కరాటే డో మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన 13 వ జి.కె.యం.ఎ జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్షిప్ – 2026 నందు వివిధ రాష్ట్రాల నుండి సుమారు 1400 మంది పైన విద్యార్థులు పాల్గొనగా అందులో పాల్గొన్న కొమ్మారెడ్డి విద్యార్థులు వివిధ జాతీయస్థాయి పతకాలు సాధించారు. **పతకాలు సాధించిన విద్యార్థులు :** పి.యు.వి. కార్తీక్ (3 వ తరగతి) – 8 సంవత్సరాల కటా విభాగంలో –– జాతీయస్థాయి ప్రథమస్థానం కె.యల్.జి. సాయి హర్షిణి (6 వ తరగతి) – 11 సంవత్సరాల కటా విభాగంలో –– జాతీయస్థాయి ప్రథమస్థానం ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటి ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య డైరెక్టర్ వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి కరాటే కోచ్ యస్. వెంకటేశ్వరరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు విద్యార్థులు అభినందించారు.

# ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పాలన

**విద్య, వైద్య రంగాల బలోపేతమే లక్ష్యం**
**ఏపీ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా**






**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి విద్య, వైద్య రంగాల బలోపేతంగా లక్ష్యంగా పశ్చిమ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టారని ఏపీ నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా అన్నారు. " సుజనా ఫౌండేషన్" క్రిస్ప్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో "విజయ దీపం" రెండేళ్ల వేడుకలు మరియు టీచర్స్ డే వేడుకలు చిట్టినగర్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ నగరాల సీతారామస్వామి కళ్యాణ మండపం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపి నూర్ భాషా దూదేకుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, సుజనా ఫౌండేషన్ సీ ఈ ఓ సుధా ఉపాధ్యాయుల , క్రిస్ప్ ఆర్గనైజేషన్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ "సుజనా ఫౌండేషన్" ఆధ్వర్యంలో క్రిస్ప్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో గత రెండేళ్లలో విజయ దీపం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే సుజనా చౌదరి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణనిచ్చి ఎర్లీ చైల్డ్ హుడ్ ఎడ్యుకేషన్ పై అవగాహన కల్పించడం తో పాటు ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు.. మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సుజనా ఫౌండేషన్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు , గర్భిణీలకు 2డి ఎకో పరీక్షలు, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సుజనా ప్రజల మన్ననలు పొందిన నాయకుడని ప్రజా సమస్యలను పరిష్కారానికి పటిష్టమైన కార్యాలయ వ్యవస్థను రూపొందించారని తెలిపారు.. 47 వేల అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ వారి ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిస్తూ పశ్చిమాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్న సేవకుడు సుజనా అని నాగుల్ మీరా కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఐ సి డీ ఎస్ సూపర్ వైజర్ ప్రశాంతి , జహీదా, క్రిస్ప్ ఆర్గనైజేషన్ టీం లీడర్ వీ మృదుల, స్టేట్ లీడర్ భవ్య, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్ కీర్తి, యశస్విని, తేజస్వి, ప్రత్యూష, వైష్ణవి , చల్లంరాజు వెంకట శేషయ్య ఎండోమెంట్ ట్రస్ట్ చైర్మన్ ముదిగొండ శివ, 48 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బెవర జోగేశ్వరరావు, పేరా భక్తుల రమణ, ఖాజా, దీటి ప్రభుదాస్, పైలా నరసింహారావు, గుడేల మహేష్ , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# రైజ్ వేదికగా రైజింగ్ స్టార్ లుగా మారిన మహిళలు..

**- శిక్షణ పూర్తిచేసుకున్న ఏఐ 4 అష్యూర్ తొలి బ్యాచ్**
**- 31 మందిలో కొందరికి ఫుల్‌టైమ్ ఉద్యోగ అవకాశాలు**
**- సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లు అందజేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 08(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటుపల్లిలోని రైజ్ కేంద్రంలో ఏఐ 4 అష్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. దీనిద్వారా తొలి విడతగా 31 మంది విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తితో మార్గదర్శిగా ముందుకొచ్చిన సింటిల్లా డిజిటల్ అకాడమీ సీఈవో కెంబూరు సతీష్ కుమార్ సహకారంతో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 31 మందికి మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లను అందించే కార్యక్రమం జరిగింది. ఆన్‌లైన్ విధానంతో పాటు హైదరాబాద్‌లో ఆఫ్‌లైన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల్లో నలుగురికి సినిమాటిక్ ఏఐ విభాగంలో హైదరాబాద్‌లో ఫుల్‌టైమ్ ఉద్యోగాలు లభించగా మిగిలిన వారికి ఫ్రీలాన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతిని కలెక్టర్ అభినందిస్తూ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సృజనాత్మకత, ఆలోచనలు, నైపుణ్యాలు, కళలు, డిజిటల్ కంటెంట్ ద్వారా ఆర్థిక విలువను సృష్టించే ఆరెంజ్ ఎకానమీలో ఎన్‌టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు చేస్తున్న కృషిలో భాగంగా రైజ్ కేంద్రం ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంటెంట్ క్రియేట్ ల్యాబ్‌ను కూడా అందుబాటులో ఉంచామని.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వాములైన సింటిల్లా డిజిటల్ అకాడమీ సతీష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఆశల ఉషోదయానికి సరైన వేదిక రైజ్:** కె.సతీష్ కుమార్, సింటిల్లా డిజిటల్ అకాడమీగ్రామీణ మహిళల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వాటిని ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు రైజ్ ఎంతగానో దోహదపడుతోందని సింటిల్లా సీఈవో కె.సతీష్ కుమార్ అన్నారు. జీవితంలో ఆశలు ఉదయించడానికి.. వాటిని నెరవేర్చుకునేందుకు ఇది వీలుకల్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవ, నిబద్ధత కార్యక్రమం విజయవంతానికి ముఖ్యకారణమన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏఐ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్, బ్రాండింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, డిజైన్, వీడియో ప్రొడక్షన్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ అందించడం ద్వారా వారి ఆలోచనలకు కొత్త రూపం పేర్కొన్నారు.

# కామ్రేడ్ జేమ్స్ వర్ధంతి సభను నిర్వహించే నైతిక హక్కు లేదు.

**-సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి.**
**- కవ్వింపు చర్యలతో రెచ్చగొట్టే చర్యలకు పాల్పపడుతున్న వారిపై ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకత్వం క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్.**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 8(వార్తా ప్రభ):** సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కదిరికోట జేమ్స్ నాలుగవ వర్ధంతి సభను జరుపుకునే నైతిక హక్కు కర్నూలు జిల్లా ప్రాంతానికి చెందిన సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ వి.వి. వర్గానికి లేదని ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్పష్టం చేశారు. 2026, సెప్టెంబర్-07, సోమవారం రోజున ఎమ్మిగనూరు పట్టణంలో నాలుగవ వర్ధంతి పేరిట మా పార్టీకి చెందిన అమర వీరుడు కామ్రేడ్ జేమ్స్ ను అవమానించారని మండిపడ్డారు. ఆయన సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ పేరుమీద చివరిశ్వాస వరకు పనిచేశారనే విషయాన్ని కావాలనే విస్మరించి, విప్లవ సంస్థలలో పనిచేసిన కేంద్ర కమిటీ కార్యదర్శి, అమరుడైన కామ్రేడ్ కె. జేమ్స్ 4 వర్ధంతి సభ అని, న్యూడెమోక్రసీ పేరుతో ప్రకటించి, జరపడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యూడెమోక్రసీ ద్వంద విధానాలకు పరాకాష్టగా నిలిచిన ఇలాంటి చిత్తశుద్ధి లేని, ద్వంద విధానాలను అనుసరిస్తున్న కర్నూలు జిల్లా పార్టీ శ్రేణులపై న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకత్వం వెంటనే క్రమ శిక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. 6 వ తేదీన ఎమ్మిగనూరు, సోగునూరు రోడ్డులోగల తమ ఐ.ఎఫ్.టి.యు. కార్యాలయం ఆవరణలో అక్రమంగా ప్రవేశించి, ఎవరులేని సమయంలో అనంతరంలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం పేరిట తమ కార్యాలయం ముందు ఆవిష్కరించినట్లుగా తప్పుడు ప్రకటనలు జారీచేశారని అన్నారు. ఐదు నెలల కిందట ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో పనిచేసిన కొందరు తమ పార్టీని వీడారాని, వారే విలీనం పేరిట న్యూడెమోక్రసీలో చేరి, తమ పార్టీకి చెందిన శ్రేణులను, విప్లవ ప్రజానీకాన్ని రెచ్చగొట్టే, కవ్వింపు చర్యలతో రెండు సంస్థల మధ్య ఘర్షణలు సృష్టించడానికి కుట్ర రాజకీయాలకు పాల్పపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైన తమ పార్టీని, పార్టీ నాయకత్వాన్ని వెన్నుపోటుకు గురిచేసి, న్యూడెమోక్రసీ పార్టీలో చేరిన విప్లవ ద్రోహులైన ఎమ్మిగనూరు ఏసేపు, అనీఫ్, ఆదోని కె.నర్సన్న, చిన్నహరివాణం ప్రసాద్ ప్రోద్భలంతో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులైన మల్లికార్జున, రాజు, ప్రసాద్, జయన్నలు తమ పద్దతులు మార్చుకోవాలని అన్నారు. రాజకీయ అవగాహన లేమితో ప్రాంతీయ, వ్యక్తివాద తప్పుడు ప్రచారాలకు పాల్పపడితే సహించేది అన్నారు. వర్ధంతి పేరిట మా పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి జేమ్స్ ను అవమానించి నందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పించాలని ఆంధ్రప్రదేశ్ న్యూడెమోక్రసీ నాయకత్వానికి షేక్ షావలి విజ్ఞప్తి చేశారు.

# రామ్మోహన్ లైబ్రరీకి స్వర్గీయ డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ పేరిట మెడికల్ పుస్తకాల బహూకరణ

## సామాజిక సేవకు డాక్టర్లు అంకితం కావాలని కోరిన ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 : (వార్త ప్రభ ప్రతినిధి)** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ సామాజిక వేత్త ఆకుల శ్రీనివాస కుమార్ తన కుమారుడు స్వర్గీయ డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ జ్ఞాపకార్థం బందరు లాకుల వద్ద ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి విజ్ఞాన కేంద్రంలోని రామ్మోహన్ గ్రంథాలయానికి ఎంతో విలువైన మెడికల్, ఎంబీబీఎస్‌కు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. రామ్మోహన్ గ్రంథాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రరావు, సెక్రటరీ వేములపల్లి శంకర్రావులకు ఆకుల శ్రీనివాస కుమార్ ఈ పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానాన్ని అందరికీ పంచాలన్న సదుద్దేశంతో ఆకుల శ్రీనివాస్ తన కుమారుడి జ్ఞాపకార్థం వైద్య విద్యకు సంబంధించిన విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి అందించడం అభినందనీయమని అన్నారు. 115 సంవత్సరాల చరిత్ర కలిగిన రామ్మోహన్ గ్రంథాలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని చెప్పారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు, విద్యావేత్తలు, మేధావులు, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన అనేకమంది ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం కూడా అనేకమంది విద్యార్థులు, యువత గ్రంథాలయాన్ని ఉపయోగించుకుంటున్నారని, ఇలాంటి సమయంలో వైద్య విద్యకు సంబంధించిన విలువైన పుస్తకాలను అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. తన కుమారుడి జ్ఞాపకార్థం పుస్తకాలను అందించడం ద్వారా ఆయన జ్ఞాపకాలను సమాజానికి ఉపయోగపడేలా నిలబెట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఆకుల శ్రీనివాస కుమార్ కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని, డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆకుల శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నిరక్షరాస్యులు లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్నే కాకుండా సమాజం మొత్తాన్ని అభివృద్ధి చేసే గొప్ప సాధనమని అన్నారు. పుస్తక భాండాగారంగా ఎంతో గొప్ప చరిత్ర కలిగిన రామ్మోహన్ గ్రంథాలయానికి రావడం, ఇక్కడ తన కుమారుడి జ్ఞాపకార్థం వైద్య విద్యకు సంబంధించిన పుస్తకాలను అందించడం తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. రామ్మోహన్ గ్రంథాలయాన్ని అనేకమంది ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యావంతులు ఉపయోగించుకున్నారని, ఇలాంటి చారిత్రక గ్రంథాలయానికి తన కుమారుడి జ్ఞాపకార్థం పుస్తకాలను అందించడం తనకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని ఆకుల శ్రీనివాస కుమార్ తెలిపారు. తన కుమారుడు డాక్టర్ ఆకుల రాజ్ కుమార్ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోవడంతో పాటు ఆయన సేవా స్ఫూర్తి మరింతమందికి చేరాలన్న ఉద్దేశంతోనే ఈ పుస్తకాలను అందించినట్లు చెప్పారు. ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్క విద్యార్థి వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మరింతమంది విద్యార్థులు వైద్య వృత్తిలోకి వచ్చి పేదలు, బలహీన వర్గాలు, అవసరంలో ఉన్న ప్రజలకు సేవ చేయాలని కోరారు. తన కుమారుడు స్వర్గీయ ఆకుల రాజ్ కుమార్ అందించిన సేవా స్ఫూర్తి కొనసాగుతూ భవిష్యత్‌లో మరెంతోమంది వైద్యుల రూపంలో సమాజానికి సేవ అందించాలని ఆకుల శ్రీనివాస కుమార్ ఆకాంక్షించారు. ఒకరి జ్ఞాపకార్థం అందించిన పుస్తకాలు రాబోయే రోజుల్లో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడనున్నాయి. జ్ఞానాన్ని పంచడం ద్వారా తన కుమారుడి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా ఆకుల శ్రీనివాస కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

# నేత్రదానం గొప్ప వరం

**- పుట్టగుంట సతీష్ కుమార్**



**విజయవాడ, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, మరణానంతరం ఒక వ్యక్తి దానం చేసే నేత్రాలు ఇద్దరు కార్నియా అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపును ప్రసాదించేందుకు దోహదపడతాయని పూర్వ లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ అన్నారు. స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ నేత్రదాన ప్రచార పక్షోత్సవాల ముగింపు సభ మంగళవారం విజయవాడ నాస్తిక కేంద్రంలోని ఏసీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సతీష్ కుమార్ మాట్లాడుతూ, స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఇప్పటివరకు 892 మంది అంధులకు చూపును అందించి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం ప్రశంసనీయమన్నారు. నేత్రదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, యువత, సేవా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నేత్రదాన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బి. కీర్తి మాట్లాడుతూ, నేత్రదానం మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అత్యున్నత మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం నేత్రదానంపై అవగాహన పెంచుకుని, కుటుంబ సభ్యులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న అదనపు ఎస్పీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, నేత్రదానం పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. యువత పెద్ద సంఖ్యలో నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములై సమాజంలో సేవాభావాన్ని పెంపొందించాలని కోరారు. స్వేచ్ఛ గోరా ఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జె. సమరం నేత్రదాన ప్రచార పక్షోత్సవాల్లో నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడంతో పాటు, మరణానంతరం నేత్రదానం ద్వారా అంధులకు చూపును అందించవచ్చనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నేత్రదానంపై నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అతిథులు, పోటీల న్యాయనిర్ణేతలను ఐ బ్యాంక్ నిర్వాహకులు సత్కరించారు. తొలుత రజత గోరా అతిథులకు స్వాగతం పలికారు. మల్లిక్ నేత్రదానంపై గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి. రష్మి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి. దీక్ష, ఐ బ్యాంక్ మేనేజర్ డి. రవికుమార్, ఐ బ్యాంక్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, వివిధ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోటెత్తుతున్న పార్టీ పెద్దల గృహాలు

**విస్సన్నపేట సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ఎన్నికల తేదీల ప్రకటన మరోవైపు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ మరియు ఇతర కులాల గుర్తింపు ప్రక్రియ పూర్తికావడంతో ప్రధాన పార్టీ పెద్దల గృహాలకు వేకువజామున ముసుగు కోడి పుంజులు సమావేశం అవుతున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం అందుతుంది. వార్డు మెంబర్లు ఎన్నికతో గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎన్నుకునే ప్రక్రియ మాదిరిగానే ఎంపీపీ, జడ్పి ఎన్నిక కూడా డైరెక్ట్ గా ఉంటుందన్న ప్రచారం అధికమవడంతో సర్పంచ్ ఎన్నిక సమయంలో సర్పంచ్ అభ్యర్థికి వార్డు మెంబర్ కు, ఎంపీపీ అభ్యర్థికి ఎంపీటీసీ కి అదేవిధంగా జడ్పిటిసి సభ్యులకి జెడ్పీ చైర్మన్ కు ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు వేయవలసి ఉంటుందని అనుకుంటున్నారు.




# అసెంబ్లీలో ముఖ్యమంత్రి వ్యవహరించిన విధానం హేయమైనది


**-మాజీ మంత్రుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు కు నిరసన**






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 8 (వార్తాప్రభ):** అసెంబ్లీలో సీనియర్ మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ చందానగర్‌లో మహిళలు ఆందోళన చేపట్టారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో మహిళలు కళ్లకు నల్లటి గంతలు కట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బొబ్బా నవతారెడ్డి మాట్లాడుతూ సీనియర్ మహిళా నేతలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చులకనగా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. ఇది సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలకు జరిగిన అవమానం మాత్రమే కాదని, తెలంగాణ మహిళా లోకానికి జరిగిన అవమానమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే సమాధానం చెప్పాల్సిన సీఎం వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మహిళా నేతల పట్ల అనుచిత వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. సీఎం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఏకతాటిపైకి తెచ్చి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, శభన, శరీన్, శోభ, రాధ, కోమండ్ల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, సంగారెడ్డి, రాజన్న, రామకృష్ణగౌడ్, అల్లాఉద్దీన్, శివరాజ్, చందర్‌రావు, గౌస్, అంజి, శేఖర్ తదితరులతో పాటు మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ప్రజల కు దూరం అయిన ఉల్లి పాయలు



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 8( వార్త ప్రభ )** తెలుగు రెండు రాష్ట్రాలాల్లో భారీగా పెరిగిన ఉల్లి ధరలు దీనితో తెలుగు రాష్ట్రాల్లో ఉల్లిపాయల ధరలు మళ్లీ ఆకాశాన్ని తాకుతున్నాయి. నెల కిందట కేజీ రూ.30-50 ఉండగా,, ప్రస్తుతం రూ.70-80కి చేరింది.. తెల్ల ఉల్లి ధర ఏకంగా రూ.100 దాటిపోయింది. విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్, హైదరాబాద్ మలక్ పేట హోల్సేల్ మార్కెట్లో క్వింటా ఉల్లి రూ.4,500 నుంచి రూ.5,200 వరకు పలుకుతోంది. ఎల్ నినో ప్రభావంతో మహారాష్ట్ర,, కర్ణాటకలో దిగుబడి తగ్గడమే ఇందుకు కారణం.. లోకల్ పంట వచ్చే వరకు ఇవే ధరలు కొనసాగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ పరిస్థితి లో ఉబ్బయా రెండు రాష్ట్రాలాల్లో బడుగు బల హీన వర్గాల వారు ఆరేటు పెట్టి కొన్నే పరిస్థితులు లేవని గ్రామ లాల్లో విధుల వెంట ఆటోలు ల లో 100 రూపాయలకు 5 కేజీలు ఉల్లిపాయ లు ఇచ్చారు.. ఇపుడు కేజీ 100 రూపాయలు అంటే ఉల్లిపాయ లేని కురకు అలవాటు చేసుకుంటున్నాము అన్ని కొంతమంది కూలి పనులు చేస్తున్న సమయంలో ఒకరికి ఒక్కరు చెప్పుకుంటున్నారు...

# ఇందిరమ్మ ఇల్లు ఇంటింటా సౌభాగ్యం...

**జవహర్ నగర్ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతి కోటేష్ గౌడ్.**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 8(వార్తా ప్రభ):** కీసర సర్కిల్‌జవహర్ నగర్ డివిజన్ లో పడకంటి గౌతమి కి ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతికోటేశ్ గౌడ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా పూరి గుడిసె లేని రాష్ట్రంగా సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే విధంగా పనిచేస్తుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యువరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, ఎర్రగుండ్ల వెంకటేశ్వర్, మంద ఆనంద్, రమణ, శ్రీదేవి, లక్ష్మి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఏపీ కాంగ్రెస్ కు కొత్త ఇంచార్జి....మారనున్న సమీకరణలు

ఏపీ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను చూసేందుకు కొత్త ఇన్‌ఛార్జ్‌గా పీవీ మోహన్ ని ఆ పార్టీ అధినాయకత్వం తాజాగా నియమించింది. దాంతో ఏపీ మీద కాంగ్రెస్ అగ్ర నాయకత్వం దృష్టి పెట్టింది అన్న సంకేతాలు అయితే కనిపిస్తున్నాయి. ఏపీలో కాంగ్రెస్ 2014 తరువాత కుదేల్ అయిపోయింది. వరసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అయి చావు దెబ్బ తగిలింది. అదే సమయంలో ఏపీలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ కూడా రెండు శాతం లోపునకు పడిపోయింది. మొత్తం ఓటు అంతా వైసీపీకి బదిలీ అయిపోయింది. దాంతో ఏపీలో హస్తం పరిస్థితి రాజకీయంగా చిందర వందర అయింది. కాంగ్రెస్ నుంచి అనేక మంది నేతలు వైసీపీ టీడీపీలలో చేరిపోయారు. అయితే ఇంకా కొంతమంది కరడు కట్టిన నేతలు సీనియర్లు అట్టే పెట్టుకుని అలాగే ఉన్నారు. ఇక 2024 జనవరిలో కాంగ్రెస్ ఏపీ నాయకత్వం బాధ్యతలను వైఎస్సార్ తనయ వైఎస్ షర్మిలకు అప్పగించారు. ఆమె కాంగ్రెస్ ని గెలిపించలేకపోయినా వైసీపీని ఓడించి కొంత సంతృప్తిని కాంగ్రెస్ కి మిగిలించారు. ఇప్పుడు ఆ మిగిలిన కార్యాన్ని పూర్తి చేయడానికే ఈ సంస్థాగతమైన మార్పు అని అంటున్నారు. ఏపీ కాంగ్రెస్ కొత్త ఇంచార్జి కర్ణాటక నుంచి వచ్చారు. ఇక కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది, డీకే శివ కుమార్ సీఎం గా ఉన్నారు. ఆయన ట్రబుల్ షూటర్ అన్నది తెలిసిందే. ఆయన తెలంగాణాలో కాంగ్రెస్ గెలుపునకు కారణంగా నిలిచారు. కేరళలో కూడా కాంగ్రెస్ విజయం వెనక కొంత కృషి చేశారు అని అంటున్నారు ఇపుడు టఫ్ టాస్క్ గా ఏపీ కాంగ్రెస్ ని ఆయనకే అప్పగించారు అని చెబుతున్నారు. ఇప్పటిదాకా ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ గా మాణికం ఠాగూర్ ఉండేవారు. ఆయన ప్లేస్ లోకి కర్ణాటకకు చెందిన ఎమ్మెల్సీ పీవీ మోహన్‌ను అధిష్టానం నియమించింది. దాంతో ఏపీ కాంగ్రెస్ లో కొత్త రిపేర్లకు ఆస్కారం ఉందని అంటున్నారు.రానున్న మూడేళ్ళలో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు ఉన్నాయి. అలాగే లోక్ సభకు కూడా అదే సమయంలో జరగనున్నాయి. దాంతో కాంగ్రెస్ తన బలం అంతా దక్షిణాది నుంచి కూడగట్టుకోవాలని అనుకుంటోంది. పాతిక ఎంపీ సీట్లు ఉన్న ఏపీ నుంచి ఎంతో కొంత బలం పెంచుకోవడమే కాదు కొత్త మిత్రులను కూడా వెతుక్కునే పనిలో పడుతుందని అంటున్నారు. ఇక క్షేత్ర స్థాయిలో నీరసించి ఉన్న పార్టీని బలోపేతం చేసేందుకు కూడా చర్యలు తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా దిగువ స్థాయి నుంచి క్యాడర్ లో నూతన ఉత్తేజం తీసుకుని రావడానికి చూస్తారు అని అంటున్నారు.పీసీసీ చీఫ్ గా షర్మిల స్థానం పదిలమే అని అంటున్నారు. ఆమెతో కలిసి కొత్త ఇంచార్జి మోహన్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తారు అని అంటున్నారు. ముఖ్యంగా రెండేళ్ళ పై దాటిన కూటమి పాలనను ఎండగడుతూ భారీ కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు అని తెలుస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ని తిరిగి తెచ్చుకోవడం మీద కూడా ఫోకస్ పెడతారు అని అంటున్నారు. కాంగ్రెస్ ని వీడిపోయిన చాలా మంది నాయకులను తిరిగి సొంత గూటికి రప్పించే కార్యక్రమం సాగుతుందని అంటున్నారు. అలా వైసీపీలో ఉన్న లేనట్లుగా కనిపించే సీనియర్ నాయకులను వెనక్కి రప్పిస్తారని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ అన్నది కాంగ్రెస్ కి ముందు ఉన్న సవాల్ గా చెబుతున్నారు. ఈ విషయంలో కొత్త ఇంచార్జి మోహన్ ఏమి చేస్తారు అన్నది అంతా చూస్తున్నారు. ఇక్కడ ఎంతో కొంత ఉనికి చాటుకుంటే రానున్న ఎన్నికలకు అది బాటలు వేస్తుంది అని అంటున్నారు.

## టి జె పి ఎస్ కళాశాల అధ్యాపకునికి ఉత్తమ అధ్యాపక పురస్కారం



**గుంటూరు ,సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):**స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమ సుందరం కళాశాల ( స్వయం ప్రతిపత్తి ) సంస్కృత విభాగంలో అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అన్నదానం అంజనీ కుమార్ కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎస్ పి ఎల్ టి సంస్థ వారు 2026 సంవత్సరానికి సంబంధించి మా కళాశాల అధ్యాపకునికి జాతీయ స్థాయిలో ఉత్తమ అధ్యాపక పురస్కారం అధ్యాపక దినోత్సవం సందర్భంగా రాజ్య సభ సభ్యులు భాష్యం రామకృష్ణ చేతులమీదుగా అందించినట్లు తెలియజేశారు. డాక్టర్ అన్నదానం అంజని కుమార్ 30 సంవత్సరాల అధ్యాపకు వృత్తిలో సంస్కృత భాషకి చేసిన సేవలకు గుర్తింపుగా, అదేవిధంగా సామాజిక ,సాంస్కృతిక విభాగానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఈ అధ్యాపక పురస్కారం ఇచ్చి గౌరవించినట్లు చెప్పారు. డాక్టర్ అంజనీ కుమార్ గారు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి అనేది ఒక గొప్ప వరమని, అది అందరికీ సాధ్యం కాదని ఆ భగవంతుని కరుణ కటాక్షం వలన మాత్రమే అది జరుగుతుందని, నాకు దక్కిన ఈ అధ్యాపక వృత్తిలో విద్యార్థుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడతానని, విద్యార్థుల జీవితాలలో వెలుగుల నింపడమే తన కర్తవ్యమని, ఈ పురస్కారం ఇచ్చి నన్ను గౌరవించినందుకు ఎస్ పి ఎల్ టి సంస్థ వారికి అదేవిధంగా టి జె పి ఎస్ కళాశాల యాజమాన్యం వారికి, అంతేకాకుండా నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నాకు జ్ఞాన బిక్ష పెట్టిన ఉపాధ్యాయులకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని చెప్పారు. ఉత్తమ అధ్యాపక పురస్కారశీ పొందిన అంజనీ కుమార్ ని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ మరియు కళాశాల సెక్రటరీడ కరస్పాండెంట్ కె వి బ్రహ్మం అభినందనలు తెలియచేశారు.అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ అనితాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ భాను మురళీధర్, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ పి దేవేంద్ర గుప్త, సంస్కృత అధ్యాపకురాలు ఆర్ శైలజ, తెలుగు శాఖాధిపతి డాక్టర్ జమ్ము వెంకట సుధీర్ కుమార్, ఇంటర్మీడియట్ క్యాంపస్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## టీడీపీ లీడర్షిప్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వరుసగా రెండో రోజు నిర్వహించిన లీడర్షిప్ కాంక్లేవ్‌కు ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యేలు, జోనల్ ఇన్‌చార్జ్‌లతో కలిసి జరిగిన సమావేశంలో గౌరవ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు.

# మత్తు కి అలవాటు పడ్డోళ్ళు భవిష్యత్, కుటుంబ భవిష్యత్ కూడా నాశనమే

### మత్తుకు బానిస కాకండి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకండి






**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్త ప్రభ ప్రతినిధి)** నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ వన్ టౌన్ లోని గాంధీజి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సుని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ టీఆర్ ఈగల్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మీ భవిష్యత్తు ను మాత్రమే కాదు, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తును కుడా ప్రమాదం లోకి నెట్టుతుందన్నారు. మత్తుకి బానిస కాకండి బంగారు భవిష్యత్ ని నాశనం చేసుకోకండి అని హితవు పలికారు.మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు, అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని, క్యాన్సర్, మరియు ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని, మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. సరి అయిన అవగాహన లేక మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న వారు ఎక్కువ మంది వున్నారని, ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని, అన్నారు అనంతరం నవజీవన్ బాలభవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కృంగిపోవడం జరుగుతుందనిన్నారు. అది నేర ప్రవృత్తివైపు కూడా ప్రేరేపిస్తుందన్నారు , ఈ అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు, ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు నూజివీడు మండలం పొలసానపల్లి లో ఏర్పాటు చేసిన " బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు.అనంతరం గాంధీజీ నగర పాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్సు పి విజయ్ కుమార్, సి హెచ్ సాయి బాబు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి, విద్యార్థునులు పాల్గొన్నారు

# 12వ వేతన సవరణ సంఘాన్ని కొనసాగించి నూతన కమిషనర్‌ను నియమించాలి

**ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలి - నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్.**

**విజయవాడ,సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్‌లో 12వ వేతన సవరణ సంఘం ఇంకా ఏర్పాటు కాలేదని, అందువల్లే మధ్యంతర భృతి ప్రకటించలేదని కొందరు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేస్తున్న ప్రచారం ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో సరైనది కాదని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు కింది అంశాలను వెల్లడించారు:జి .ఓ.ఎం.ఎస్.నం.68, తేదీ 12-07-2023 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 12వ వేతన సవరణ సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసిందనీ,అలాగేఅదే ఉత్తర్వుల ద్వారా డాక్టర్ మన్మోహన్ సింగ్, విశ్రాంత ఐఏఎస్ అధికారిని వేతన సవరణ కమిషనర్‌గా నియమించి, సంఘం పరిశీలించాల్సిన అంశాలను కూడా నిర్దేశించిం దన్నారు.అనంతరం జి.ఓ.ఎం.ఎస్.నం.21, తేదీ 22-02-2024 ద్వారా 12వ వేతన సవరణ సంఘం కార్యకలాపాలకు అవసరమైన సిబ్బంది, పరిపాలనా ఏర్పాట్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందనీ,తరువాత కమిషనర్ రాజీనామా చేసినప్పటికీ, కమిషనర్ రాజీనామా చేయడం వేరు --- వేతన సవరణ సంఘాన్ని ప్రభుత్వం రద్దు చేయడం వేరు అని వారు స్పష్టం చేశారు.12వ వేతన సవరణ సంఘాన్ని ప్రభుత్వం రద్దు చేసి ఉంటే, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను వెల్లడించి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు స్పష్టత ఇవ్వాలని కోరారు.కొత్తగా 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రారంభించకుండా, ఇప్పటికే జి.ఓ.ఎం.ఎస్.నం.68 ద్వారా ఏర్పాటు చేసిన 12వ వేతన సవరణ సంఘాన్ని కొనసాగిస్తూ, ఖాళీగా ఉన్న కమిషనర్ స్థానంలో నూతన కమిషనర్‌ను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.వేతన సవరణ సంఘం నివేదిక సమర్పణకు నిర్దిష్ట కాలపరిమితి నిర్ణయించాలని, ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తక్షణ ఆర్థిక ఉపశమనంగా మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు."ప్రచారాలు కాదు --- ప్రభుత్వ ఉత్తర్వులే ప్రామాణికం. ఇప్పటికే ఏర్పాటు చేసిన 12వ వేతన సవరణ సంఘాన్ని కొనసాగించి, నూతన కమిషనర్‌ను నియమించి, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి" అని వారు పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలు, సోషల్ మీడియా వ్యసన నివారణకు అందరి సహకారం అవసరం









**విజయవాడ, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మత్తు పదార్థాల వినియోగం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని నీతోడు మానసిక వికాస కేంద్రం సైకాలజిస్ట్ జి. అనూష పిలుపునిచ్చారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళవారం రామలింగేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలకు నిర్వహించిన అవగాహన వర్క్‌షాప్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల యువతలో మత్తు పదార్థాల వినియోగం, సోషల్ మీడియాపై అధిక ఆధారపడటం ఆందోళనకర స్థాయికి చేరుకుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వ్యసనం విద్యార్థులు, యువత చదువు, ఉపాధి, కుటుంబ జీవితం, ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. వ్యసనానికి గురైన వ్యక్తులను ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన కౌన్సిలింగ్, వైద్య చికిత్స, కుటుంబ సభ్యుల సహకారంతో డీ-అడిక్షన్ సేవలు అందిస్తే వారిని తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం సాధ్యమవుతుందని వివరించారు.సోషల్ మీడియా అధిక వినియోగం వల్ల ఒత్తిడి, ఆందోళన, ఏకాగ్రత లోపం, నిద్రలేమి వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. పిల్లలు, యువతలో డిజిటల్ వినియోగంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణతో పాటు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు ఈ అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించడం ద్వారా వ్యసనాల నివారణలో కీలక పాత్ర పోషించవచ్చన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ఈగల్ విభాగం యస్. కె. బి శైలజ ఉమెన్ పోలీస్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మీ భవిష్యత్తు ను మాత్రమే కాదు, మీ కుటుంబ సభ్యుల భవిష్యత్తును కుడా ప్రమాదం లోకి నెట్టుతుంది. మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు, నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ఎస్.కె. నజ్మ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వారి కోసం నూజివీడు మండలం పొలసానపల్లిలోని బోస్కో డీ-అడిక్షన్ కేంద్రంలో ఉచిత వైద్య చికిత్స, కౌన్సిలింగ్, పునరావాస సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరమైన వారు 94904 92020 నంబర్‌ను సంప్రదించి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యసనం ఒక వ్యాధి మాత్రమేనని, సరైన చికిత్సతో పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని అన్నారు.మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె కుషాల్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ, సామాజిక సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వ్యసనాలకు దూరంగా ఉండేందుకు దోహదపడతాయని చెప్పారు.కార్యక్రమంలో ఈగల్ డిపార్ట్మెంట్ కె. మురళి కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎల్.శివపార్వతి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మత్తు పదార్థాల వినియోగం, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ చర్యలు, అందుబాటులో ఉన్న చికిత్సా సేవలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

## విద్యార్థికి కాలేజ్ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన పరిమి సింధూర



**గన్నవరం, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామం, రామనగర్ లో నివాసం ఉంటున్న చిట్టిపోతుల వెంకటేశ్వరావు... గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పరిమి. రమేష్ గారి కోడలు పరిమి సింధూర ని కలిసి వారి కుమారుడు సాయి తేజ చదువు నిమిత్తం కాలేజీలో ఫీజు విషయమై వివరించగా తక్షణమే స్పందించి స్థానిక 1 వార్డు నాయకులు తుపాకుల అప్పారావు చేతుల మీదగా ఆర్థిక సహాయం అందజేసిన పరిమి సింధూర వంశీ .

## ఎస్ ఆర్ కాలేజీ ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు







**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్త ప్రభ ప్రతినిధి )** ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ గురు క్యాంపస్ లో ప్రెషర్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను ఏపీ అకడమిక్ కోర్ డీన్ అరవింద్ జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల క్రమశిక్షణ,భవిష్యత్తులో సాధించ వలసిన లక్ష్యాలను గురించి గుంటూరు జోనల్ ఇంచార్జ్ పూర్ణ చంద్ర రావు , డీన్ లు , అసిస్టెంట్స్ జోనల్ ఇంచార్జీలు, ప్రిన్సిపాల్స్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమమును విజయ వంతం చేశారు.

## గద్వాల సోమన్నకు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం



**కర్నూలు, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్నను డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పురస్కారం వరించింది.యం. వి. ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు విశ్రాంత ప్రొఫెసర్ కె. వేంకట సత్యనారాయణ మూర్తి,విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ డా.మావిళ్ల లోకనాథం, సినీ గేయ రచయిత శ్రీ సాదనాల వేంకట స్వామినాయుడు, వర్ధమాన కవి శ్రీ చిల్లకూరు ఆదినారాయణ రెడ్డి విచ్చేసిన ప్రముఖుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని డి. ఆర్.యస్ కళ్యాణ మండపం, నెల్లూరులో కవులు, కళాకారుల సమక్షంలో అందుకున్నారు. అనంతరం శతాధిక గ్రంథకర్త గద్వాల సోమన్నను సత్కరించి, వారి తెలుగు సాహితీ కృషిని గొనియాడారు.ఈ కార్యక్రమంలో యలమందల తిరుపతి, డా. అయినాల మల్లేశ్వరరావు,విశ్వ సాహితీ వేదిక రాష్ట్ర కార్యదర్శి వన్నం బ్రహ్మయ్య, నెల్లూరు జిల్లా పెన్నా రచయితల సంఘం అధ్యక్షులు అవ్వారు శ్రీధర్ బాబు,కె. వి. నాగేశ్వరయ్య మరియు పాత్రికేయ మిత్రులుపాల్గొన్నారు. బహు గ్రంథకర్త,పురస్కార గ్రహీత గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరూ అభినందించారు.

## గవర్నర్‌పేటలో హోటళ్లు, మెస్‌లపై ముమ్మర తనిఖీలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళవారం ఉదయం గవర్నర్‌పేట ప్రాంతంలో హోటళ్లు, మెస్‌లు, ఆహార విక్రయ కేంద్రాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా గవర్నర్‌పేటలోని రామయ్య మెస్, కోటయ్య మెస్, సుబ్బయ్య మెస్, హవెలి హోటల్ తదితర ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, వంటగది పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు.నిబంధనలు పాటించని ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. అందులో భాగంగా హవేలీ హోటల్ కు 5000 రూపాయల జరిమానా మరియు రామయ్య మెస్సుకు నోటీసులు జారీ చేశారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేసి, నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని అధికారులు సూచించారు.హోటళు , మెస్‌లు, టిఫిన్ సెంటర్లు, ఆహార విక్రయ కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలతో పాటు అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ తనిఖీల కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు సలీం అహ్మద్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోట మైసమ్మ అమ్మ వారికి బోనాలు.



**పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 8( వార్త ప్రభ )** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలులో ని శాలి గడ్డపై కోట మైసమ్మ తల్లి జాతర ఘనంగా జరిగాయి



మొదటిరోజు అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు ఈ జాతరలో ఆలయ చైర్మన్ పొడుగు దుర్గాప్రసాద్ పెద్దలు దేవరశెట్టి పుల్లారావు దేవరశెట్టి రాంబాబు చెన్నా శ్రీనివాసరావు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# మేయర్ పీఠం.. పుష్పావతి యాదవ్ వైపే చూపు

**తిరుపతి టీడీపీలో హాట్ టాపిక్‌గా మారిన మహిళా నాయకురాలి పేరు**

**మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం.. పార్టీకి విధేయత.. ప్రజల్లో పట్టు.. అధిష్టానం పరిశీలనలో ముందువరుసలో ఉన్నారంటూ చర్చ**



**తిరుపతి:సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ పీఠం ఎవరిని వరించనుందన్న అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన రాజకీయ కదలికలు ఊపందుకుంటున్న నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీలో మేయర్ అభ్యర్థిత్వంపై చర్చ జోరందుకుంది. ఈ నేపథ్యంలో మహిళా నాయకురాలు వెంకట పుష్పావతి యాదవ్ పేరు బలంగా వినిపించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. పార్టీ పట్ల సుదీర్ఘకాల విధేయత, ప్రజా సమస్యలపై పోరాటం, మహిళా వర్గాల్లో పరిచయం, రాజకీయ అనుభవం వంటి అంశాలు ఆమెకు కలిసొచ్చే అవకాశముందనే చర్చ సాగుతోంది.మూడు దశాబ్దాలుగా రాజకీయ ప్రస్థానం : పుష్పావతి యాదవ్ రాజకీయ, సామాజిక రంగాల్లో సుదీర్ఘకాలంగా చురుకుగా ఉన్న నాయకురాలిగా పార్టీ వర్గాల్లో గుర్తింపు పొందారు. ఆమె భర్త వి రామచంద్ర యాదవ్ టీటీడీ బీసీ ఉద్యోగుల మాజీ అధ్యక్షులుగా టీటీడీ మాజీ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా టిటిడి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం సంఘం కార్యదర్శిగా ఉద్యోగుల మన్న పొందిన అనేక ఉద్యమాలు నిర్వహించిన అనుభవం రామచంద్ర కు ఉంది. వి పుష్పావతి వివిధ దశల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలు, ప్రజలతో నిరంతరం మమేకమయ్యారని అనుచరులు చెబుతున్నారు.పదవి కంటే ప్రజా సమస్యలకే ప్రాధాన్యం : మహిళలు, పేదలు, సామాన్యుల సమస్యలపై స్పందిస్తూ వారి తరపున నిలబడటం పుష్పావతి యాదవ్ రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేకతగా పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మహిళలను సమీకరించి ప్రజా సమస్యలపై కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక అంశాలపై చైతన్యం కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని చెబుతున్నారు.టీడీపీకి కష్టకాలంలోనూ అండగా : పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఎన్నికల సమయంలో పార్టీ విజయానికి కృషి చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడంలో పుష్పావతి యాదవ్ చురుకైన పాత్ర పోషించారని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. పార్టీ కోసం పనిచేసిన సీనియర్ మహిళా నాయకురాలిగా ఉన్న అనుభవం మేయర్ అభ్యర్థిత్వానికి బలంగా మారవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సామాజిక సమీకరణాలపైనా చర్చ :** తిరుపతి నగర రాజకీయాల్లో సామాజిక సమీకరణాలు కూడా మేయర్ అభ్యర్థి ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మహిళా నాయకత్వంతో పాటు యాదవ సామాజిక వర్గానికి చెందిన పుష్పావతి యాదవ్‌కు అవకాశం కల్పిస్తే పార్టీకి రాజకీయంగా ప్రయోజనం ఉంటుందనే చర్చ కూడా సాగుతోంది.అధిష్టానం నిర్ణయమే కీలకం : మేయర్ అభ్యర్థిత్వంపై టీడీపీ అధిష్టానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో పుష్పావతి యాదవ్ పేరు ముందువరుసలో ఉందనే ప్రచారం తిరుపతి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఆ విద్యార్థుల ధర్నాతో 'శ్యామ్'కు సంబంధం లేదు!


**మా సంస్థ ద్వారా పోలీసులను తయారు చేశాను గానీ నేరస్తులను కాదు**

**'శ్యామ్' పై పోలీసు దాడుల పట్ల కన్నీటి ఆవేదన**



**కాకినాడ, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలీసు నియామకాల భర్తీ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ నిర్వహించిన ధర్నాకు శ్యామ్ సంస్థకు విద్యార్థులు ఎటువంటి సంబంధం లేదని తాను తన శ్యామ్ ఇన్స్టిట్యూట్ అనే సంస్థ ద్వారా సమాజంలో ఉన్నత విలువలు కలిగిన పోలీసులను మాత్రమే తయారు చేయాలనుకుంటున్నానే గానీ నేరస్తులను తయారు చేయాలని ఉద్దేశం తనకు ఎటువంటి ఆలోచన లేదని శ్యామ్ అధినేత గుంటూరి తణుకులు (శ్యామ్) ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తెల్లవారుజామున శ్యామ్ వసతి గృహంపై పోలీసులు దాడులు చేసి తనతో పాటు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం పట్ల ఆయన మీడియా ముందు కన్నీళ్ల పర్యంతమయ్యారు. మంగళవారం ఇన్స్టిట్యూట్లో శ్యామ్ సంస్థ డైరెక్టర్ శ్యామ్ పోలీసుల దాడులకు సంబంధించి విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ మంగళవారం కాకినాడలో పోలీసు ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారన్నారు. దానిపై తనను పోలీసులు సోమవారం మధ్యాహ్నం పిలిచి రాత్రి వరకు విచారణ చేపట్టి పంపారని చెప్పారు మంగళవారం ఉదయం తెల్లవారుజామునే వసతి గృహం పై పోలీసులు దాడులు చేసి విద్యను అభ్యసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. పోలీసులు తగల రీతిలో బదిలీచానని అయినా దాడులు చేయడం తింటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఏదో కుట్ర కోణం ఉందని చెప్పారు. తాను ఎవరికి తోను వైరం లేదని అందరితోని సన్నిహితంగా ఉంటానని పోలీసులు ఇలా దాడులు చేసి సంస్థ ప్రతిష్టను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను తన భార్య ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలను వదులుకొని 26 సంవత్సరాల నుంచి సంస్థ అభివృద్ధి కోసం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. తాను ఎన్నో సమస్యలు ఎదుర్కొని కూలి పని చేసుకుంటూ ఈ స్థితి చేరిన వాడినని ఈ సంస్థపై నమ్మకంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పోలీసు ఉద్యోగాల కోసం శిక్షణ నిమిత్తం చేరుతున్నారన్నారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారని ఒకే గదిలో ఇద్దరు ముగ్గురు ఉంటూ తిండి లేక కష్టాలు పడుతున్న తీరుని చూసి తాను ఆవేదన చెందుతున్నట్లు చెప్పారు. అందులో భాగంగా సీఎం చంద్రబాబును కలిసి పోలీసు శాఖలో ఉద్యోగాలు పెంచాలని కోరుతూ ఒక వినతిపత్రం అందించినట్లు కూడా శ్యామ్ గుర్తు చేశారు. విద్యార్థుల పైన కేసులు పెట్టినట్లు పోలీసులు చెప్పారని వారిపై ఎత్తివేయాలని తనపై పెట్టిన కేసుపై న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. తన సమయాన్ని విద్యార్థులకు కేటాయించి వారిని ఉన్నత స్థితిలో చేర్చేందుకే కేటాయిస్తానని చెప్పారు. తన సంస్థపై జరిగిన దాడులకు సంబంధించి వివరాలు తెలుసుకుంటున్నానని తెలిసిన వెంటనే బహిర్గతం చేస్తానని శ్యామ్ విలేకరులకు చెప్పారు. ఇప్పటివరకు తమ ఇన్స్టిట్యూట్ ద్వారా 25 వేల మంది పోలీసులు (యూనిఫాం) ఉద్యోగాలు పొందారని శ్యామ్ చెప్పారు.

## సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**నూజివీడు, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నూజివీడు లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల క్యాంపస్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు గ్రేటర్ మరియు మానవతా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము జరిగినది. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నూజివీడు అధ్యక్షులు మారగాని నారాయణరావు, కార్యదర్శి పి కృష్ణ ప్రసాద్, కోశాధికారి కాలి సురేష్ బాబు, బి ఎన్ ఎస్ టి సాయి, మరడా చిన్నారావు, నెలకుర్తి కొండలరావు, కోలాహలం రాజు మరియు మానవతా సంస్థ సభ్యులు కొప్పోలు రంగారావు మరియు కోనేటి తిరుపతి రావు (ఆర్ టి డి ఎస్ ఐ) ,సిద్ధార్థ కళాశాలల కరస్పాండెంట్ గొల్లపూడి రవి బాబు మరియు సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇద్రీస్ మరియు కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీ వల్ల గాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు 35 యూనిట్ల బ్లడ్ కలెక్షన్ జరిగింది

## రాష్ట్రం లో ఉద్యోగుల హక్కులు కాపాడేది

**కామ్రేడ్ ఏ విద్యాసాగర్ నేతృత్వం లోని జే ఏ సి మాత్రమే.**

**-ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యన్ జి ఓ అసోసియేషన్**



**విజయవాడ, సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యన్ జి ఓ అసోసియేషన్ ఆధ్వర్యం లో పే రివిజన్ కమిషన్ నియామకం, రెండు డి ఏ లు విడుదల మరియు ఒక సరెండర్ లీవ్ మంజూరు సాధించిన మన రాష్ట్ర జే ఏ సి చైర్మన్ మరియు రాష్ట్ర ఏపి యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఏ విద్యాసాగర్లి కిమరియు పే రివిజన్ కమిషన్ నియామకం, రెండు డి ఏ లు విడుదల మరియు ఒక సరెండర్ లీవ్ మంజూరు సాధించి మరియు అడిషినల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను సాధించిన మన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ (జలవనరుల శాఖ లో) యన్ జి ఓ క్యాడర్ కు అత్యున్నత పదోన్నతి పోస్టు అయిన యన్ టి పి ఏ ( నాన్ టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్ ) పోస్టు కాంటిజుయస్ జోనల్ పోస్టుగా మార్పు చేయుటకు కృషి చేసి మన జలవనరుల శాఖలో ఉద్యోగులకు పదోన్నతి అవకాశములు తగ్గకుండా కాపాడిన రాష్ట్ర జే ఏ సి చైర్మన్ మరియు రాష్ట్ర ఏపి యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఏ విద్యాసాగర్ కి నేడు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నాయకులు యన్ జి హోమ్ లో ఘనంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యన్ జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న ఉద్యోగుల హక్కులను కాపాడే ఏకైక నాయకుడు కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ గారు అని, ప్రభుత్వనికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా నేడు ఉద్యోగులకు రావలసిన అన్ని డిమాండ్లు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట జే ఏ సి చైర్మెన్ మరియు రాష్ట్ర ఏపి యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న ఉద్యోగుల హక్కులు కాపాడి వారికి రావాల్సిన రాయితీలు, ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక , ఆర్థికేతర అన్ని ఒక్కొక్కటిగా సాధించుకొంటాం అనీ, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై త్వరలో అధికారిక ఉత్తర్వులు వస్తాయని ఆశిస్తున్నాం. కానీ హామీలు అమలు చేయకపోయినా, మా డిమాండ్ల పరిష్కారంలో ఆలస్యం జరిగినా మళ్లీ ఉద్యమం చేయడానికి వెనుకాడం. అని అన్నారు. , ఏపీ జే ఏ సి మన జే ఏ సి సర్వ సభ్య సమావేశం కోసం పిలుపు నివ్వగా జే ఏ సి సమావేశం లోపు మన డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి వాటిని నెరవేర్చడం ఉద్యోగులు--ఉపాధ్యాయులు--పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. జలవనరుల శాఖలో ఉద్యోగుల తో ఏపి యన్ జి ఓ అసోసియేషన్ అనుబంధం విడదీయలేనిది అని, సర్కిల్ స్కేల్ యూనిట్ అనేది జలవనరుల శాఖ ఉద్యోగుల హక్కు అని అది కాపాడటానికి తప్పనిసరిగా కృషి చేయాలని అన్నారు. లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ మాట్లాడుతూ సాగర్ నేతృత్వం లో అన్ని సమస్యలు సాధించుకొంటామని, ఇరిగేషన్ ఉద్యోగుల సమస్యల సాధన లో తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ యన్ జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఆర్ సి హెచ్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు పి రమేష్, రాష్ట్ర కోశాధికారి యం సరస్వతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు వై ఆనంద్ కుమార్, ఓ రామ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అప్పల రాజు, పి రాజు బాబు, రాష్ట్ర కార్యదర్శులు యం గౌరి శంకర్, జి కిరణ్ కుమార్, జి జే ప్రసాద్ , షేక్ మగ్దుమ్ షరీఫ్, కృష్ణా జిల్లా అధ్యక్షులు సి హెచ్ సాయి కిషోర్, కాపిటల్ సిటీ కార్యదర్శి ఎం సలీం.... టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమయాజులు గారు, ఏపి యన్ జి ఓ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు, కార్యదర్శి ప్రసాద్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఆనంద్ కుమార్ యన్ టీ పి ఏ సి హెచ్ వెంకటేశ్వర రెడ్డి గుంటూరు జిల్లా అధ్యక్షులు నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

## స్వచ్ఛ గ్రామాలతోనే స్వర్ణాంధ్ర సాధ్యం

**పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం**

**- స్వచ్ఛతా ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఇబ్రహింపట్నం, సెప్టెంబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):** స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని.. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నడిచారు. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి. చెత్తను సక్రమంగా నిర్వహించాలి అంటూ సందేశాలు ఇచ్చే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సక్రమంగా వేరుచేసి నిర్వహించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిశుభ్రత నుంచి గ్రామ పరిశుభ్రత.. గ్రామ పరిశుభ్రత నుంచి ఆరోగ్యకరమైన సమాజం.. ఆరోగ్యకరమైన సమాజం నుంచి స్వర్ణాంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో శకుంతుల, డీఎల్‌పీవో రాఘవన్, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులపై పోలీసుల బెదిరింపులు ఆపాలి

**కేసులు ఉపసంహరించుకోవాలి-సిపిఎం డిమాండ్**

కాకినాడ, **సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలీసు ఉద్యోగాల రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో పోస్టుల సంఖ్య పెంచాలని కాకినాడలో నిరుద్యోగ పోలీసు అభ్యర్థులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో నిరుద్యోగులను, శ్యామ్ ఇనిస్టిట్యూట్ హాస్టల్ విద్యార్థులను పోలీసులు భయభ్రాంతులకు గురి చేయడాన్ని సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, నగర కన్వీనర్ పలివెల వీరబాబు లు మంగళవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉపాధి కల్పిస్తామని, అంతవరకు నెలకు 3000 రూ. నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగా మిగిలిపోయిందన్నారు. దీనివల్ల సహజంగానే నిరుద్యోగులు ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారన్నారు. సామాన్య, పేద కుటుంబాల యువతీ యువకులే పోలీసు ఉద్యోగాల పట్ల ఆశక్తి కలిగి, ఆశాభావం తో ఉంటారన్నారు. అందుకొరకు పోటీ ప్రపంచంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ వంటి సంస్థల్లో చేరడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ అభ్యర్థుల డిమాండ్ ను పరిశీలించి జవాబుదారీతనంగా ఉండాల్సిన ప్రభుత్వం దౌర్జన్యం పూరితంగా వ్యవహరించడం సమంజసంగా లేదన్నారు. ప్రైవేట్ రూమ్ లలో ఉంటున్న నిరుద్యోగులను మరియు శ్యామ్ ఇనిస్టిట్యూట్ హాస్టల్ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం శోచనీయమన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఎన్నో వ్యయప్రయాసలు తట్టుకుని కాకినాడ వచ్చి శిక్షణ పొందే నిరుద్యోగ యువత ఆకాంక్షకు తగిన విధంగా ప్రభుత్వం స్పందించాలి గాని, కక్ష్య పూరితంగా వ్యవహరించడం, నిరసనలపై ఉక్కుపాదం మోపడం, కేసులు నమోదు చేయడం రాజ్యాంగ విరుద్ధంగా ఉందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వ పెద్దలు స్పందించాలని, నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని ప్రసాదరావు, వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజల మనసు గెలుస్తున్న తిరువూరు ఆర్డీవో!

**సమస్యలు వింటూ... పరిష్కార మార్గాలు చూపుతూ...**

**'శభాష్' అనిపించుకుంటున్న ఏ.కుమార్**




**తిరువూరు సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అధికారి అంటే కేవలం కార్యాలయంలో కూర్చుని ఫైళ్లను పరిశీలించే వ్యక్తి కాదు... ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యను తెలుసుకొని, పరిష్కారానికి చొరవ చూపే వ్యక్తి. ఈ విధానాన్ని ఆచరణలో చూపిస్తూ తిరువూరు ఆర్డిఓ ఏ. కుమార్ ప్రజలతో మమేకమవుతూ ప్రశంసలు అందుకుంటున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను ఓపికగా వింటూ... అవసరమైన వివరాలను తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించడం ఆర్డిఓ పనితీరులో ప్రత్యేకతగా నిలుస్తోంది. సమస్యను విన్నామా.... వదిలేసామా అన్న ధోరణికి భిన్నంగా పరిష్కారం దిశగా అధికార యంత్రాంగాన్ని కదిలించే ప్రయత్నం చేస్తున్నారు. కార్యాలయానికే పరిమితం కాకుండా డివిజన్ పరిధిలో పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారు. గ్రామాలు మండలాల్లో ప్రజలతో నేరుగా మాట్లాడడం ద్వారా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన... సమస్యపై అవగాహన... పరిష్కారానికి చర్యలు అనే విధానంతో ముందుకు సాగుతున్న తీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది. ప్రజా సమస్యలను వినడం కంటే వాటికి పరిష్కారం చూపటమే ముఖ్యమన్న దృక్పథంతో ఆర్డీవో వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి అవసరమైన మార్గాలను సూచించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

**అవార్డుతో గుర్తింపు... ప్రజల ప్రశంసలతో మరో గుర్తింపు** ఆర్డీవో ఏ. కుమార్ కు ఇప్పటికే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉత్తమ ఆర్డీవోగా అవార్డు లభించింది. అధికారిక స్థాయిలో వచ్చిన ఈ గుర్తింపుతో పాటు ప్రస్తుతం ప్రజల మధ్య ఆయనకు లభిస్తున్న ప్రశంసలు కూడా పరిపాలన విధానానికి మరో కొలమానంగా నిలుస్తున్నాయి. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలో పర్యటించడం, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవడం, పరిష్కార మార్గాలను చూపించడం... ఇవన్నీ ప్రజా పరిపాలనలో కీలకమైన అంశాలు. ఈ విధానాన్ని ఆచరణలో చూపిస్తున్న తిరువూరు ఆర్డీవో ఏ. కుమార్ తీరు అధికార యంత్రాంగానికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలకు స్పందించే అధికారి ప్రజల గుండెల్లో నిలుస్తారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే అధికారి మరింత చేరువవుతారు. సమస్యకు పరిష్కార మార్గం చూపే అధికారి మాత్రం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటారు. తిరువూరు ఆర్డీవో ఏ. కుమార్ పనితీరులో ఈ మూడు అంశాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విధానంతో ముందుకు సాగుతున్న ఆర్డీవో ఏ. కుమార్ కు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఒక్కటే చెబుతోంది... "శభాష్ ఆర్డీవో సార్..!"

## ఈ-క్రాప్ నమోదు కు సెప్టెంబర్ 15 వరకే గడువు

**-ఎంఏవో కె.సిహెచ్.సూరిబాబు**




**జి.కొండూరు:సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించి ఈ-క్రాప్ నమోదు గడువును సెప్టెంబర్ 15 వరకు నిర్ణయించినట్లు మండలం వ్యవసాయ అధికారి కె సిహెచ్ సూరిబాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇంకా పంట నమోదు చేయించుకోని రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించి గడువులోపు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఎంఏవో సూచించారు. ఎరువుల పంపిణీ ప్రక్రియలో భాగంగా Land Add చేయించుకోవడం జరుగుతుందని, అయితే Land Add పూర్తయినంత మాత్రాన ఈ-క్రాప్ నమోదు పూర్తైనట్లు భావించరాదని తెలిపారు. ఈ-క్రాప్ నమోదు విజయవంతంగా పూర్తైన అనంతరం రైతు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు VM-GOVTAP నుంచి నిర్ధారణ సందేశం వస్తుందని తెలిపారు. అలాంటి సందేశం అందినప్పుడే ఈ-క్రాప్ నమోదు పూర్తైనట్లు నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ క్రాప్ తోనే అన్ని పథకాలు ముడిపడి ఉన్నా యని, రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే పంట నమోదు పూర్తి చేసుకోవాలని కె.సిహెచ్.సూరిబాబు తెలిపారు.

## నూతన సీఎంహెచ్వో కి ఏఐటీయూసీ నాయకుల శుభాకాంక్షలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 8 :(వార్త ప్రభ ప్రతినిధి)** నూతనంగా సీఎం హెచ్ వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ నిర్మల గ్లోరీ గారికి మునిసిపల్ యూనియన్ నాయకులు మంగళవారం నగరపాలక సంస్థ వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పారిశుధ్య పనుల నిర్వహణతో పాటు కార్మికుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కోరారు. కార్మికుల సమస్యలు ఏమైనా ఉంటే యూనియన్ ద్వారా తమ దృష్టికి తీసుకువస్తామని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరగా సీఎంహెచ్ఓ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టీ యూ సీ , ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్ వి ఎస్ చలం, మినిస్ట్రియల్ అల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు గౌరవాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసరావు, అధ్యక్షులు ధార రాంబాబు, నాయకులు తుపాకుల ప్రతాప్, జక్కి జేమ్స్ తదితరులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతుల్లో ఆనందం.. హనుమాన్ జంక్షన్‌లో వర్షం





హనుమాన్ జంక్షన్, సెప్టెంబరు 8(వార్తాప్రభ)హనుమాన్ జంక్షన్‌లో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. విజయవాడ రోడ్డులోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం కురుస్తున్నప్పటికీ పలువురు ప్రయాణికులు గొడుగులతో రాకపోకలు సాగించారు.గత రెండు రోజులుగా గుడివాడ, ఏలూరు ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ హనుమాన్ జంక్షన్ పరిసరాల్లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. ఏలూరు కాలువ ద్వారా వచ్చే నీటిని సైతం అధికారులు ముందస్తుగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం కురిసిన వర్షం ప్రజల్లో, ముఖ్యంగా రైతుల్లో ఆనందం నింపింది.వర్షం మరింతగా కురిస్తే పంటలకు మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేషన్ బియ్యం.. లక్షల వ్యవహారం? అధికారిణిపై సంచలన ఆరోపణలు.


**నష్టపోతున్న రేషన్ డీలర్లు**



మచిలీపట్నం సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నం రేషన్ షాపు డీలర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ బియ్యం వినియోగదారులకు సక్రమంగా పంపిణీ చేసినా లాభాలు లేకపోగా తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. రేషన్ బియ్యం బస్తాలు చూసి డీలర్లు తలలు పట్టుకుంటున్నారు. 50 కేజీలు 500 గ్రాములు బరువు తో ప్యాక్గా ఉండాల్సిన బస్తాలు ఓ అధికారిణి ధన దాహానికి బక్క చిక్కిపోతున్నాయి. వేసిన సీలు వేసినట్లే ఉన్న బియ్యం మాత్రం మాయమవుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మాయాజాలమంతా ఓ అధికారిణి చేతుల్లోనే ఉందని రేషన్ డీలర్లు వాపోతున్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయని కొంతమంది రేషన్ డీలర్లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.. ఈ అక్రమాలతో పేదలు మధ్యతరగతి కుటుంబాలు రేషన్ డీలర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం మండలం రేషన్ డీలర్లకు, పాఠశాలలకు, హాస్టళ్లకు పిడిఎస్ రైస్ పంపిణీ చేయడానికి మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ప్రాంతంలో ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింటు ఏర్పాటు చేశారు. ఈ స్టాక్ పాయింట్ అధికారిణి గా ను నియమించారు. ఈ అధికారిణి తాసిల్దార్ హోదాలో విధులను నిర్వహిస్తున్నారు. అయితే తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించాలన్న దురుద్దేశ్యంతో రేషన్ బస్తాల లోని బియ్యాని మాయం చేస్తుందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.. దీనికి బలం చేకూర్చే విధంగా 50 కేజీల 500 గ్రాములు ఉండాల్సిన బస్తాకి ఐదు కేజీల నుండి మూడు కేజీల వరకు బియ్యం షార్టేజ్ వస్తున్నాయి. ప్రభుత్వం ,బస్తాలకు కాటా వేసి 50 కేజీల 500 గ్రాములు బరువుతో సీల్ వేసి బియ్యం బస్తాలను స్టాక్ పాయింట్ కు పంపిస్తున్నారు. ప్రభుత్వం కాటా వేసి పంపించిన సమయంలో ఎటువంటి తేడా రాని బస్తాలు ఎం ఎల్ ఎస్ పాయింట్ చేరుకున్నాక అక్కడ అధికారులు మాయాజాలం తో బస్తాలోని బియ్యం మాయం అవుతున్నాయి అని ఆరోపిస్తున్నారు.. ఎవరికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా బస్తాలలోని బియ్యం కాజేసి తిరిగి మరల ఆ బస్తాన్ని యధావిధిగా సీల్ వేస్తున్నారని ప్రధాన ఆరోపణలు. మాయం చేసిన బియ్యం ను వేరే బస్తాలలో నింపి బ్లాక్ మార్కెట్లో అమ్ముకొని లక్షల సంపాదిస్తున్నారని, స్టాక్ పాయింట్ అధికారిని పై కొంతమంది రేషన్ షాప్ డీలర్లు అభియోగం చేస్తున్నారు. ప్రతి నెలా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న బియ్యం విలువ లక్షల్లో ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అధికారిణి పై ఫిర్యాదు చేయడానికి డీలర్లు ముందుకు రావడం లేదు. అధికారిణి పై ఫిర్యాదు చేస్తే మరల తమకు రావాల్సిన బియ్యం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుందని, కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్న భయం కారణంగానే ఫిర్యాదుకు ముందుకు రావడంలేదని కొంతమంది రేషన్ డీలర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మచిలీపట్నం ఎం ఎల్ ఎస్ స్టాక్ పాయింట్ లో అక్రమాలకు పాల్పడుతున్న వారి పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు.

# కృష్ణా వర్సిటీ ఎల్ఎల్ఎం, బీఈడీ ఫలితాలు విడుదల.



మచిలీపట్నం సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కోర్సుల పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా. పి. వీర బ్రహ్మచారి తెలిపారు.విశ్వవిద్యాలయం విడుదల చేసిన ఫలితాల్లో బీఈడీ, స్పెషల్ బీఈడీ నాలుగో సెమిస్టర్ (రెగ్యులర్ & సప్లిమెంటరీ) ఫలితాలు, ఎల్.ఎల్.ఎం -- రెండో సెమిస్టర్ (రెగ్యులర్ & సప్లిమెంటరీ) ఫలితాలు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత విద్యార్థులు తమ ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ద్వారా పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు. పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు 21-09-2026లోపు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఫలితాలు, పునఃమూల్యాంకనానికి సంబంధించిన వివరాలను ఎం.ఎ.సి.ఇ.ఎ.ఐ.అ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని పరీక్షల నియంత్రణాధికారి తెలిపారు.

# మోదీ పాలనకు అంతిమ ఘడియలు

**● ట్రంప్ దురహంకార చర్యలతో ప్రత్యక్ష నరకంలో క్యూబా ప్రజలు ● అప్పుల్లో జగన్‌ను మించిన చంద్రబాబు ● డిసెంబర్‌లో 'జైల్ భరో' ● మీట్ ద ప్రెస్‌లో సీపీఐ రామకృష్ణ**




విజయవాడ: సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దురహంకార చర్యలు, ఆంక్షల కారణంగా క్యూబా ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా, క్యూబా ప్రజలు లొంగకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని అన్నారు. క్యూబా రాజధాని హవానాలో ఇటీవల జరిగిన 24వ అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మిక పార్టీల సమావేశానికి హాజరైన రామకృష్ణతో మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో 'మీట్ ది ప్రెస్' కార్యక్రమం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడారు. అమెరికాకు అత్యంత సమీపంలో ఉన్న క్యూబాను ఎలాగైనా తన ఆధీనంలోకి తెచ్చుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అనేక ఆంక్షలు విధిస్తోందని రామకృష్ణ ఆరోపించారు. క్యూబాలో విద్యుత్, నీరు, రవాణా, మందులు వంటి కనీస సౌకర్యాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ బాధితులు అవసరమైన మందులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్యూబాకు ఇతర దేశాల నుంచి సహాయ సహకారాలు అందకుండా అమెరికా ఆంక్షలు విధించిందని విమర్శించారు. సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సేకరించిన మందులను క్యూబాకు అందజేశామని చెప్పారు. 66 ఏళ్లుగా అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబా పోరాడుతోందని, ఎన్నో కష్టాలు ఎదురైనా అమెరికాకు లొంగకుండా నిలబడటం అభినందనీయమని రామకృష్ణ అన్నారు. తాజాగా అమెరికా ఆంక్షలను పక్కనపెట్టి రష్యా నుంచి చమురు తరలించేందుకు చర్యలు చేపట్టడం శుభపరిణామమన్నారు. దేశ రాజకీయాలపై మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని రామకృష్ణ అన్నారు. 12 ఏళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ సమస్య, ఇతర ప్రజల దైనందిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన ధరల నియంత్రణ, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, అవినీతి నిర్మూలన, విదేశాల్లోని నల్లధనం వెనక్కి తీసుకురావడం వంటి హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలపై భారం పడిందని, నిరుద్యోగం పెరగడంతో యువతలో అసంతృప్తి నెలకొందని చెప్పారు. ఇందుకు ఇటీవల ఢిల్లీలో జరిగిన జెన్ జీ ఉద్యమంలో వెల్లువెత్తిన ప్రజాగ్రహమే నిదర్శనంగా పేర్కొన్నారు. అవినీతిని నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలను తమ పార్టీలో చేర్చుకుని రక్షణ కల్పిస్తోందని రామకృష్ణ ఆరోపించారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేందుకు బ్యాలెట్ పేపర్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషన్ పూర్తిగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విలువలు, లౌకికవాదం దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ విదేశాల్లో ఒక రకంగా, దేశంలో మరో రకంగా మాట్లాడుతున్నారని రామకృష్ణ విమర్శించారు. న్యూయార్క్‌లో మత సామరస్యంపై మాట్లాడుతున్న భగవత్ దేశంలో మైనార్టీలపై జరుగుతున్న ఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశంలో చర్చిలపై దాడులు జరుగుతున్నాయని, మణిపూర్‌లో రెండున్నరేళ్లుగా హింస కొనసాగుతున్నప్పటికీ చర్చిలు, పాస్టర్లు, మహిళలపై జరుగుతున్న దాడులపై భగవత్ స్పందించలేదని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ముస్లింలు, ఇతర మైనార్టీ వర్గాలు అభద్రతా భావంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రామకృష్ణ అన్నారు. చట్టసభల్లో ముస్లింలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టి, మైనార్టీలను భయభ్రాంతులకు గురిచేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు. దేశంలో మత ఆధిపత్యాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రూపాయి విలువ పతనం, డాలర్ విలువ పెరుగుదల, జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు తదితర అంశాలపై కూడా రామకృష్ణ విమర్శలు చేశారు. పెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, రైతులు ఇప్పటికీ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలన్నింటినీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుని పాలన సాగిస్తోందని ఆరోపించారు. 'సర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే చర్యలను ఖండిస్తున్నామని, దీనిపై పోరాటం చేస్తామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వానికి అంతిమ ఘడియలు ప్రారంభమయ్యాయని రామకృష్ణ వ్యాఖ్యానించారు. ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో దేశవ్యాప్తంగా 'జైల్ భరో' కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని మత సామరస్య దినంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణను బలోపేతం చేయడమే లక్ష్యంగా సీపీఐ, ఇతర వామపక్ష, లౌకిక ప్రజాతంత్ర శక్తులతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా రామకృష్ణ తీవ్ర విమర్శలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించిన సీఎం చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఐదేళ్లలో చేసిన అప్పులను చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లలోనే అధిగమించిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు, కేంద్రంలో ఉన్న పలుకుబడితో అప్పులు చేయడం మినహా రాష్ట్రానికి అదనంగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగం తీవ్ర అసంతృప్తితో ఉందని రామకృష్ణ అన్నారు. 300కుపైగా మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కరువు మండలాలను ప్రకటించలేదని విమర్శించారు. తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు చర్యలను వ్యతిరేకిస్తూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరుగుతాయని, గ్రామాభివృద్ధిని కోరుకునే అభ్యర్థులకు తమ పార్టీ మద్దతు ఇస్తుందని రామకృష్ణ చెప్పారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ఐజేయూ సభ్యుడు షేక్ బాబు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కదలికకు శాశ్వత పరిష్కారం ఫిజియోథెరపీ




కాకినాడ,సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)శరీర కదలికలు సజావుగా ఉండేందుకు, నొప్పులు తగ్గించేందుకు, గాయాలు మరియు శస్త్రచికిత్సల అనంతరం త్వరగా సాధారణ జీవనశైలికి చేరేందుకు ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8న ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని నిర్వహిస్తూ, శారీరక ఆరోగ్యంలో ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.ప్రస్తుతం మారుతున్న జీవనశైలి కారణంగా ఎక్కువసేపు కూర్చుని పనిచేయడం, సరైన భంగిమలో కూర్చోకపోవడం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో చిన్న వయసులోనే మెడ, భుజాలు, నడుము నొప్పులు సాధారణమవుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను ఎక్కువగా ఉపయోగించే వారిలో కండరాలు, కీళ్లపై ఒత్తిడి పెరుగుతోంది.ప్రముఖ ఫిజియోథెరపీ నిపుణులు అజ్జరపు సుహాస్ మాట్లాడుతూ,ఫిజియోథెరపీ కేవలం నొప్పి ఉన్నప్పుడు మాత్రమే తీసుకునే చికిత్స కాదు. కండరాల బలం పెంచడం, కీళ్ల కదలికలను మెరుగుపరచడం, శరీర సమతుల్యతను పెంచడం, గాయాలు పునరావృతం కాకుండా చూడడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మోకాలి, భుజం, నడుము సమస్యలు, స్పోర్ట్స్ ఇంజ్యూరీలు, స్ట్రోక్ అనంతర పునరావాసం, శస్త్రచికిత్సల తర్వాత రికవరీ వంటి సందర్భాల్లో ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది తెలిపారు. ప్రముఖ ఫిజియోథెరపీ నిపుణులు రాపాక పావని యోగిత మాట్లాడుతూ "నొప్పి తగ్గిన వెంటనే చికిత్స ఆపేయడం కంటే, సమస్యకు కారణమైన కండరాల బలహీనత లేదా కదలికల లోపాన్ని సరిచేయడం ముఖ్యం. ప్రతి వ్యక్తి సమస్యకు అనుగుణంగా ఫిజియోథెరపీ ప్రణాళిక ఉండాలి. సరైన వ్యాయామాలు, సరైన భంగిమ, క్రమం తప్పకుండా శారీరక చలనం పాటించడం ద్వారా అనేక కండరాల, కీళ్ల సమస్యలను నియంత్రించవచ్చు. ముఖ్యంగా నొప్పి నిరంతరం కొనసాగితే స్వయంగా మందులు వాడకుండా వైద్య నిపుణులను సంప్రదించాలి" అని సూచించారు."కదలికే ఆరోగ్యానికి బలం.. సరైన ఫిజియోథెరపీ మెరుగైన జీవనానికి మార్గం" అని వైద్యులు పేర్కొన్నారు.

## మామిడి అప్పారావుకి జనసేన ఘన నివాళ్లులు



పెనుగంచిప్రోలు - సెప్టెంబర్ 8( వార్త ప్రభ ) మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామం లో సీనియర్ రాజకీయ నాయకుడు మామిడి అప్పారావు( 70) అనారోగ్యం తోమంగళవారం మృతి చెందిన్నా దు, ఈ వార్త తెలుసుకొని పెనుగంచిప్రోలు లోని అప్పారావు ఇంటి వద్ద ఆయన భౌతిక దేహానికి నివాళులర్పించిన జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను..

# వైద్య విద్యను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లాలి

**- వైద్య విద్యలో విప్లవాత్మక మార్పులు -ఏఐ, ఎల్ఎంఎస్ అమలు - 19 -ప్రభుత్వ కళాశాలల్లో 50 ఎమర్జెన్సీ మెడిసిన్ సీట్లు**
**- వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలు రావాలి- డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్**



విజయవాడ సెప్టెంబర్ 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం, పరిశోధనలను ప్రోత్సహించడం, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. పి.చంద్రశేఖర్ తెలిపారు.విజయవాడలోని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆవరణలోని సిల్వర్ జూబ్లీ హాల్‌లో అకాడమిక్ డీన్, ప్రో వైస్‌చాన్సలర్ డా. పి. చంద్రశేఖర్, రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్యా సలహాదారు (ఎన్నారై) డా. లోకేష్, ఈడర, ప్రముఖ అనస్థీషియాలజిస్ట్ డా. కె.వి. రావు లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డా. పులాల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఇటీవల నిర్వహించిన సర్వేలు, ఎన్ఐఆర్ఎఫ్ , న్యాక్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్ర కళాశాలలు ఉత్తమ ప్రతిభ కనబరిచాయన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజ్ జాతీయ స్థాయిలో 3వ స్థానం, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, గుంటూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి సహా ఇతర కళాశాలలు అత్యుత్తమ ర్యాంకులు సాధించాయన్నారు. విద్యార్థుల అధ్యయనం కోసం త్వరలోనే 'లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' , కృత్రిమ మేధ ఆధారిత విద్యా విధానాన్ని యూనివర్సిటీలో అమలు చేస్తామన్నారు. ముందుగా ప్రభుత్వ కళాశాలల్లో, అనంతరం ప్రైవేట్ కళాశాలల్లో దీనిని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. యూనివర్సిటీలో పారదర్శక పరీక్షా విధానంతో పాటు అకడమిక్స్, రీసెర్చ్ కార్యకలాపాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి వైద్య పరిశోధనలను ప్రోత్సహిస్తున్నామన్నారు.దేశంలో సగటు ఆయుర్దాయం 72 ఏళ్లకు పెరిగిన నేపథ్యంలో వయోవృద్ధుల సంరక్షణ కోసం 'జెరియాట్రిక్ మెడిసిన్', 'ఫ్యామిలీ మెడిసిన్' విభాగాల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలకమైన అత్యవసర విభాగాన్ని బలోపేతం చేయడానికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి 19 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 50 'ఏమ్‌డీ ఎమర్జెన్సీ మెడిసిన్' సీట్లను ప్రారంభిస్తున్నామన్నారు. ?రాష్ట్రంలో వైద్య రంగాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైస్ చాన్సలర్ తెలిపారు.

**ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌లో అభ్యర్థులకు మరింత వెసులుబాటు**
**ప్రతి దశలో కొత్త వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకునే అవకాశం**
**అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ కళాశాలలను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసుకోవాలి**
**యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్**

యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ మాట్లాడుతూ... 2026--27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా కింద జరుగుతున్న ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియపై యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. టి. సాయి సుధీర్ వివరాలు వెల్లడించారు. కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్లకు సంబంధించి ఫేజ్--I కౌన్సెలింగ్ పూర్తయిందన్నారు. తుది సీట్ల కేటాయింపులను 2026 సెప్టెంబర్ 2న విడుదల చేయగా, కేటాయించిన కళాశాలల్లో సెప్టెంబర్ 7 సాయంత్రం 4 గంటల్లోపు అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని సూచించారు. మొత్తం 4,581 సీట్లలో 4,321 సీట్లు కేటాయించగా, సీట్లు పొందిన అభ్యర్థుల్లో 4,231 మంది నిర్ణీత గడువులోపు తమకు కేటాయించిన కళాశాలల్లో రిపోర్ట్ చేశారు. మరో 90 మంది అభ్యర్థులు రిపోర్ట్ కాలేదన్నారు. ప్రస్తుతం ఫేజ్--II ఆలిండియా కోటా కౌన్సెలింగ్ సెప్టెంబర్ 3 నుంచి 11 వరకు కొనసాగుతోందన్నారు. ఆలిండియా కోటా కౌన్సెలింగ్ పూర్తయిన అనంతరం సెప్టెంబర్ 11 నాటికి స్టేట్ కోటా ఫేజ్--II కౌన్సెలింగ్ ప్రారంభించేందుకు తాత్కాలికంగా ప్రతిపాదించామన్నారు. ప్రతి దశలో కొత్త వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉందన్నారు. సవరించిన కౌన్సెలింగ్ విధానం ప్రకారం ఫేజ్--IIతో పాటు తదుపరి కౌన్సెలింగ్ దశల్లో కూడా అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలకు కొత్తగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. కొత్త ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనలకు అనుగుణంగా రూపొందించిన ఈ విధానం ద్వారా, గతంలో మాదిరిగా ఒకే దశలో ఇచ్చిన ఆప్షన్లకే పరిమితం కాకుండా, తదుపరి దశల్లో అందుబాటులోకి వచ్చే సీట్లు, కొత్త కళాశాలలు, సీట్ల పెంపుదల వంటి అవకాశాలను కూడా అభ్యర్థులు వినియోగించుకోవచ్చునన్నారు. జాతీయ వైద్య కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కొత్తగా ఎంబీబీఎస్ లో ప్రవేశం పొందిన విద్యార్థులకు సెప్టెంబర్ 15, 2026 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎంపిక మరియు ప్రాధాన్యత క్రమంలో వీలైనంత ఎక్కువ సంఖ్యలో, లేదా అందుబాటులో ఉన్న అన్ని కళాశాలలను ఆప్షన్లుగా నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ సూచించింది. దీనివల్ల ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపిందన్నారు. కేవలం పరిమిత సంఖ్యలో కళాశాలలను మాత్రమే ఆప్షన్లుగా ఎంచుకుంటే ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాలు తగ్గే అవకాశం ఉంటుందని యూనివర్సిటీ స్పష్టం చేసిందన్నారు. ఫేజ్--I కౌన్సెలింగ్‌లోని అనుభవాలు కూడా ఎక్కువ సంఖ్యలో ఆప్షన్లు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను స్పష్టంగా చూపించాయని పేర్కొన్నారు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు కూడా ఓపెన్ కేటగిరీలో అవకాశాలు ఉన్నాయని, ఫేజ్--I కౌన్సెలింగ్‌లో పరిమిత సంఖ్యలో కళాశాలలను మాత్రమే ఆప్షన్లుగా ఎంచుకున్న కొందరు రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు తమకు నచ్చిన కళాశాలల్లో సంబంధిత రిజర్వేషన్ కేటగిరీ కింద సీట్లు పొందారు. బి సి -- ఎ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి కేవలం ఒక కళాశాలను ఆప్షన్‌గా ఎంచుకుని, అదే కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారు. బిసి–బి కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి మూడు కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని, వాటిలో ఒక కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారుబిసి–డి కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి ఆరు కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని, వాటిలో ఒక కళాశాలలో రిజర్వేషన్ కేటగిరీ కింద సీటు పొందారన్నారు. అదే సమయంలో, ఎక్కువ సంఖ్యలో కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకున్న కొందరు రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందారన్నారు. బి సి -- ఎ కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 19 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. బి సి -- బి కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 36 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. బి సి -- డి కేటగిరీకి చెందిన ఒక అభ్యర్థి 37 కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకుని ఓపెన్ కేటగిరీలో సీటు పొందారన్నారు. ఈ ఉదాహరణలు అభ్యర్థులు తమకు నచ్చిన కళాశాలలను ఎక్కువ సంఖ్యలో, తమ ప్రాధాన్యత క్రమంలో ఆప్షన్లుగా నమోదు చేసుకోవడం ద్వారా రిజర్వేషన్ కేటగిరీతో పాటు ఓపెన్ కేటగిరీలోనూ సీటు పొందే అవకాశాలను పెంచుకోవచ్చని స్పష్టం చేస్తున్నాయని యూనివర్సిటీ తెలిపింది.

**కౌన్సెలింగ్ విధానంలో మార్పులకు కారణం**2025--26 విద్యా సంవత్సరంలో కౌన్సెలింగ్ సందర్భంగా ఎదురైన ఆచరణాత్మక సమస్యలను దృష్టిలో ఉంచుకుని కౌన్సెలింగ్ విధానంలో మార్పులు చేసినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వివరించారు. 2025--26లో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత కూడా జాతీయ వైద్య కమిషన్ కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులు, అనుమతుల పునరుద్ధరణ, సీట్ల పెంపుదలకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. దీంతో కౌన్సెలింగ్ ప్రారంభమైన తర్వాతి దశల్లో అదనపు సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ అదనపు సీట్ల భర్తీ కోసం యూనివర్సిటీ కొత్త నోటిఫికేషన్లు జారీ చేసి, మరోసారి వెబ్ ఆప్షన్లు స్వీకరించాల్సి వచ్చిందన్నారు. గతంలో అమలులో ఉన్న ఒకే దశలో ఆప్షన్ల నమోదు విధానంతో ఈ ప్రక్రియలో ఆచరణాత్మక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర పరిశీలనల్లో అభ్యర్థి అందుబాటులో ఉన్న అన్ని కళాశాలలను ఆప్షన్లుగా ఎంచుకోకపోయినా కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పొరుగు రాష్ట్రం తెలంగాణలోనూ ఇలాంటి విధానాన్ని నిలిపివేసి, ప్రతి కౌన్సెలింగ్ దశలో కొత్తగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించిన అనుభవాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు యూనివర్సిటీ తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్యా సలహాదారు (ఎన్నారై) డా. లోకేష్, ఈడర మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ మెడిసిన్ వైద్యుడి సేవలు అందేలా చర్యలు అవసరమన్నారు. ప్రస్తుతం ఎంబీబీఎస్, పీజీ సీట్ల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంతో పాటు, ఆధునిక లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, 100 శాతం ఎం సి క్యూ ఆధారిత అసెస్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. బోధనా సిబ్బందికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ, వైద్య పరిశోధనలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ప్రముఖ అనస్థీషియాలజిస్ట్, పెయిన్ స్పెషలిస్ట్ డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్య, పరిశోధనల సమన్వయంతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమవుతాయని అన్నారు. వైద్యరంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భారతీయులు ప్రపంచస్థాయి ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. సరైన విద్య, పరిశోధన, ఆలోచనలకు ప్రోత్సాహం కల్పిస్తే వైద్య రంగంలో భారత్ మరింత ముందంజ వేయగలదన్నారు.

## ఘనంగా త్రిపురనేని గోపీచంద్ 116వ జయంతి వేడుకలు



**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత త్రిపురనేని గోపీచంద్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని చైతన్య భారతి స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమానికి విక్ టీ ఎస్‌బి చిక్కాల అవినాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపీచంద్ రచనలు ప్రతి ఒక్కరిలో ఆలోచనా శక్తిని రేకెత్తిస్తాయని, ఆయన రచనలు మరింత విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖ సాహితీవేత్త కటకం తిరుపాల్ గుప్తాకు కీర్తిశేషులు త్రిపురనేని గోపీచంద్ సాహితీ స్ఫూర్తి పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో సమితి సమన్వయకర్త డీఆర్పీ ప్రసాద్, కాన్వెంట్ డైరెక్టర్ వీవీజీ భానుశంకరరావు, వీవీ రాఘవాచారి, బందారు రాధాకృష్ణ, ఎంవీజీ ఆంజనేయులు, కొగంటి గాంధీబాబు, గాదె మోహన్ బాబు, పాతర్లంక వీర లక్ష్మయ్య, వల్లభాపురపు కృష్ణ కిషోర్, కొమ్మజు సురేష్, సామి రామ్మోహనరావు, కటకం వెంకట వేణుగోపాలరావు, చీదెల బసవేశ్వరరావు, గుర్రం నరసింహకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పామర్తి వారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం

### -జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దాసరి సుధాకర్



**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** విభిన్న రంగాలలో విశేష పేరు ప్రఖ్యాతులు సాధించి, మరణానంతరం కూడా ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన పామర్తి వారి జీవితం ధన్యమని గుడివాడ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దాసరి సుధాకర్ పేర్కొన్నారు. హాస్యరత్న, నట ప్రభాకర కీ॥ శే॥ పామర్తి సుబ్బారావు 104వ జయంతి సందర్భంగా కైకాల పురపాలక కళా మందిర ప్రాంగణంలోని పామర్తి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్తి వారితో తనకు ప్రత్యక్ష పరిచయం లేకపోయినా, వారి చరిత్ర విని ఎంతో సంతోషించానన్నారు. ఒక మున్సిపల్ ఉద్యోగిగా, మహోన్నత నటుడిగా, ఉత్తమ క్రీడాకారుడిగా పామర్తి గుడివాడకు కీర్తి తెచ్చారని కొనియాడారు. ఆయన కీర్తిని నిలబెడుతూ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్న పామర్తి మనవడు మట్టా రాజాను అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాట్రిక్ కౌన్సిలర్, కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు నెరుసు చింతయ్య, విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ ఎంవీజీ ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టు బండారు రాధాకృష్ణ, చార్లీ చాప్లిన్ కామెడీ క్లబ్ వ్యవస్థాపకులు నరహరిశెట్టి ప్రసాద్, స్పందన సమన్వయకర్త డా. కేవీఎస్బీ శర్మ తదితరులు పామర్తి వారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తొలుత శ్రీ ప్రభాకర నాట్యమండలి కార్యదర్శి మట్టా రాజా అతిథులకు పండిత కండువాలు వేసి స్వాగతించారు. నాట్యకళా యోగి పామర్తి సుబ్బారావు గ్రంథాన్ని న్యాయమూర్తికి అందజేశారు. వ్యాఖ్యాత వంగా శ్రీనివాస్ (వంశీ) సమన్వయం చేయగా, ప్రముఖ గాయకులు జన్ను బాబూరావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు సుకమంచి మల్లిక్, నటులు కటికం వెంకటేశ్వరరావు, యలమర్తి కోటేశ్వరరావు, పామర్తి అభిమానులు, రాజా మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన ఏడుగురికి జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్

**మచిలీపట్నం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మంగళవారం నాడు జరిమానా విధించింది. ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మరో ఇద్దరికి రాష్ డ్రైవ్ చేసినందుకు 500 చొప్పున ఈ జరిమానా విధించారు. నగరంలోని చిలకలపూడి ఆర్ పేట పోలీస్ స్టేషన్ల వారు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఈ ఏడుగురు పట్టుబడ్డారు. వీరిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరచగా విచారణ జరిపిన మేజిస్ట్రేట్ భూపతిన శ్రీనివాసు ఈ జరిమానా విధించారు.

## ఒంగోలు మహాసభకు.. టి. డి. జనార్ధన్‌కు ఘన ఆహ్వానం



**విజయవాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఈ నెల 25వ తేదీ శుక్రవారం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఒంగోలులో గ్రామీణ వైద్యుల యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగనున్న మహాసభకు జేపీసీ గౌరవాధ్యక్షుడు తొండపు దశరథ జనార్ధన్ ను ఎఫ్ఏఎంపీపీ నాయకులు సాదరంగా ఆహ్వానించారు. విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జేపీసీ గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు నేతృత్వంలో ఫెడరేషన్ అధ్యక్షుడు యామర్తి నాగేశ్వరరావు సమావేశ వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు, ఎం.కృష్ణారెడ్డి, ఎస్కే మస్తాన్ వలి, సాగిరాజు ఉదయ భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు కృషి చేయాలి

### -ఆర్‌సిహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ నిరీక్షణ



**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మాతా శిశు సంరక్షణకు ఎ.ఎన్.ఎమ్ లు, ఆశ కార్యకర్తలు కృషి చేయాలని ఆర్‌సిహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ నిరీక్షణ అన్నారు. స్థానిక కైకాల కళామందిర్ లో జరిగిన ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ నిరీక్షణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు నమోదు 12 వారాలలోపు నమోదు చేయడం వల్ల సుఖ ప్రసవం జరిగి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వగలరని అన్నారు. గుడివాడ డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ అరుణ్ కుమార్ మాట్లాడుతూ మాతృ శిశు మరణాలు ఎక్కడ జరగరాదని, గృహ సందర్శన ఆశ, ఎ.ఎన్.ఎమ్ లు ఖచ్చితంగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆశ, ఎ.ఎన్.ఎమ్ లు రికార్డులను పరిశీలించి రికార్డులు అందరూ ఆశ కార్యకర్తలు వ్రాయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పి.పి యూనిట్ డా॥ డి.శ్వేత జిల్లా డి.పి.వో శాస్త్రి, డా॥ జోగానందం, డా॥ ట్రీనిన్, డా॥ కెజియారాణీ, డా॥ పద్మావతి, బాపూజీ నగర్ సి.వో. వి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కౌమార దశలో హెచ్‌పివి వ్యాక్సిన్ ఆవశ్యకం -సినీ నటుడు గగన్ బాబు




**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** కౌమార దశలో బాలికలకు HPV వ్యాక్సిన్ తప్పనిసరి అని వర్ధమాన సినీ నటుడు గగన్ బాబు అన్నారు. స్థానిక విద్యాలయ హైస్కూల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ (AAFA) ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినులకు ఆరోగ్యం, క్యాన్సర్ ముందస్తు గుర్తింపు, నివారణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సదస్సులో గురురాజు హోమియోపతి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పి.రమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ వడ్లమూడి కౌముది పాల్గొని మహిళల ఆరోగ్య సమస్యలు, క్యాన్సర్ నివారణ, పరిశుభ్రత, అవసరమైన వైద్య పరీక్షలు, HPV వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై వివరించారు. డా॥ కౌముది మాట్లాడుతూ చిన్నప్పటి నుండే ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తాము తెలుసుకున్న విషయాలను తల్లిదండ్రులు, స్నేహితులకు చెప్పి క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించాలని సూచించారు. నటుడు గగన్ బాబు మాట్లాడుతూ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సూచనల మేరకు AAFA గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే HPV వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, అపోహలు వీడాలని కోరారు. ఈ కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన విద్యాలయ స్కూల్ కరస్పాండెంట్ కూచిపూడి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ విజయ భాస్కర్, శాంతి మేడమ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. AAFA కృష్ణా జిల్లా సభ్యులు రాగూరి సుబ్బారావు, నరేంద్ర, గుడివాడ డివిజన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు మున్సిపల్ కమిషనర్ ఎవరు?




**నూజివీడు,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో ఇంకా 27వ మున్సిపల్ కమిషనర్ ఎం వాసు బాబు కొనసాగుతున్నారా 2018 నుండి ఇప్పటివరకు ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ ఎవరు అని బోర్డుపై చూస్తే కమిషనర్ గా వాసు బాబు కొనసాగుతున్నట్లు ఉంది కానీ ప్రస్తుతం ఎన్నికల తర్వాత అబ్దుల్ రషీద్ 28వ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించారు.ఆయన ట్రాన్స్ఫర్ అనంతరం 29వ మున్సిపల్ కమిషనర్ గా వెంకటరామిరెడ్డి విధులు నిర్వహించారు.అనంతరం కె. పీరయ్య ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ అంటే 30వ మున్సిపల్ కమిషనర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కె.వీరయ్య పేరు బోర్డు మీద కనీసం పెట్టకపోవడం శోచనీయం.అసలు ప్రభుత్వ మున్సిపల్ కార్యాలయానికి వచ్చే స్థానిక పట్టణ ప్రజలు బోర్డు చూడంగానే కమిషనర్ ఎవరు అన్నది ఏమీ అర్థం చేసుకోవచ్చు అన్న ప్రశ్న స్థానిక ప్రజల్లో ఉత్పన్నం అవుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపడతారా లేదా మా ఇష్టం అంటారా వేచి చూడాల్సి ఉంది.

## సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ఆర్టీసీ లక్ష్యం

● గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేసిన కృష్ణా జిల్లా DPTO వెంకటేశ్వర్లు..



**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా ప్రజా రవాణా అధికారి (DPTO) కె.వెంకటేశ్వర్లు మంగళవారం గుడివాడ ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర 2026 అవార్డుల నేపథ్యంలో బస్టాండ్ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రయాణికులకు అందుతున్న వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. బస్టాండ్ లోని మరుగుదొడ్లు, ప్రయాణికుల నిరీక్షణ ప్రాంగణం, తాగునీటి ట్యాంకులు, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రతపై డిపో అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ప్రయాణికుడికి ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యానికి తావులేకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ఆర్టీసీ లక్ష్యమని, ప్రయాణం అంటే కేవలం బస్సు సౌకర్యమే కాదని, బస్టాండ్ లో అడుగు పెట్టినప్పటి నుండి అన్ని వసతులు పరిశుభ్రంగా ఉండటం ముఖ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర స్ఫూర్తితో బస్టాండ్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దేశించిన ప్రదేశాల్లోనే వేయాలని కోరారు. ఈ తనిఖీలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, డిపో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకేటీపీ హైస్కూల్లో పోక్సో అవగాహన

### -గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు చైతన్యం



**గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణ జిల్లా ఎస్పీ వి విద్యా సాగర్ నాయుడు ఆదేశాలు మేరకు గుడివాడ డిఎస్పీ పి శ్రీనివాస్ సారథ్యంలో గుడివాడ పట్టణంలోని ఏకెటిపి మునిసిపల్ హై స్కూల్ గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడ 2 టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ. జె.ఆర్.కె. హనీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, ట్రాఫిక్ నియమాలు, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు తదితర అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. సి.ఐ. జె.ఆర్.కె. హనీష్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు దూరంగా ఉండాలని, ర్యాగింగ్ జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఆసక్తిగా అవగాహన కార్యక్రమాన్ని విని, పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

## దళితవాడల దేవాలయాల పరిరక్షణకు వి హెచ్ పి శ్రీకారం

● జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ప్రతినిధి బృందం



**మచిలీపట్నం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** దళితవాడలున్న పేటలు లో శిథిలావస్థకు చేరుకున్న హిందూ దేవాలయాల పరిరక్షణ పునరుద్ధరణతో పాటు నిత్య పూజలు, ధూపదీప నైవేద్యాలకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందించాలని కోరుతూ విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధి బృందం జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ ని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా గురువిందపల్లి విజయబాబు దూళిపాల రాము వర్రె రాజశేఖర్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం శ్రీధర్ నిమ్మగడ్డ తదితరులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఎస్సీ ఎస్టీ పేటల్లోని దేవాలయాల దుస్థితిని వివరించారు. సరైన నిర్వహణ, మౌలిక సదుపాయాలు లేక అనేక ఆలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో నిత్య పూజలు, దీపారాధనలు, ధూపదీప నైవేద్యాలు నిర్వహించేందుకు భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దేవాలయాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా గ్రామీణ సమాజానికి ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా ఉన్నాయని విహెచ్పి ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ పేటల్లోని దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వాటి అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. విశ్వహిందూ పరిషత్తు ప్రతినిధుల వినతిని స్వీకరించిన జాయింట్ కలెక్టర్ శ్రీ నవీన్ సంబంధిత దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను పిలిపించి, సమస్యపై అక్కడికక్కడే చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ సి ఎస్ టీ పేటల్లో ఉన్న దేవాలయాలను గుర్తించి ప్రతి మండలంలో రెండు దేవాలయాలను ఎంపిక చేసి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకువస్తే, ఆయా దేవాలయాలకు ధూపదీప నైవేద్యాల నిర్వహణకు అవసరమైన నిధులను మంజూరు చేసే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. జాయింట్ కలెక్టర్ స్పందనపై వి హెచ్ పి ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లాలోని ఎస్ సి ఎస్ టీ పేటల్లో ఉన్న దేవాలయాలను సమగ్రంగా గుర్తించి, అర్హత కలిగిన ఆలయాలను దశలవారీగా దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకువచ్చి, వాటికి అవసరమైన నిధులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, దళితవాడల దేవాలయాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రతినిధి బృందాన్ని వి హెచ్ పి జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్ మరియు జిల్లా ప్రభారి పీవీఎస్ నాయుడు అభినందించారు. సమస్యపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించినందుకు జాయింట్ కలెక్టర్ నవీన్ కి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయాల పరిరక్షణ అనేది కేవలం నిర్మాణాల పరిరక్షణ మాత్రమే కాదని ధార్మిక సంప్రదాయాలు గ్రామీణ ఆధ్యాత్మిక జీవనం మరియు సామాజిక సమరసతను పరిరక్షించే బాధ్యత అని వి హెచ్ పి నాయకులు పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులుగా ఎం.ఎస్. బేగ్ - ఉద్యోగుల హర్షధ్వానాలు



**విజయవాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం -- పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులుగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ నియమితులైన సందర్భంగా, కృష్ణా జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల పక్షాన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభిన ందనలు తెలుపుతున్నారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తూ, డిజిటల్ టెక్నాలజీని గ్రంథాలయాలకు అనుసంధానం చేయడం, గ్రంథాలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చైర్మన్ చేపడుతున్నట్లు గ్రంథాలయ అధికారి రమాదేవి తెలిపారు. అదేవిధంగా, గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ, దాతల సహకారంతో గ్రంథాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న గౌరవ చైర్మన్ శ్రీ ఎం.ఎస్. బేగ్ గారికి ఈ నూతన బాధ్యత మరింత సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఆకాంక్షిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానము..




**నూజివీడు,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాల అన్నవరంలో ఉపాధ్యాయదినోత్సవము ఘణంగా నిర్వహించడం జరిగినది. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలంకృతము చేశారు.ఈ సంధర్భముగా సీనియర్ ఉపాధ్యాయులు నాగేంద్రరావు గణితశాస్త్ర ఉపాధ్యాయలు, నాగరాజు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయలు, దుర్గామల్లేశ్వరరావు జీవశాస్త్ర ఉపాధ్యాయులును ప్రధానోపాధ్యాయిని విజయ కుమారి మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఘణంగా సన్మానించారు .దండ,బొకే, శాలువా, గిఫ్ట్ తో సత్కరించారు. ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ ప్రతిసంవత్సరము సెప్టెంబర్ 5 న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవము సంధర్భముగా ఉపాధ్యాయ దినోత్సవము జరుపుకుంటామని తెలిపారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని పంచే శిల్పి ఉపాధ్యాయుడు అని తెలియచేశారు. స్టాఫ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చదిద్దేది. ఉపాధ్యాయడు.తల్లిదండ్రుల తర్వాత సరైన మార్గము చూపించేది గురువు అనితెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ఫిలోమిన, జయ కుమారి, శ్రీ మంగలక్ష్మి,జాస్మిన్, రాజేంద్రప్రసాద్,భోగిప్రసాద్, కృష్ణకుమారి, హరిప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర పాల్గొన్నారు.

## వరి నార్లు పోయవద్దు

### -పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్




**సంగం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని సోమశిల రిజర్వాయర్ లోనూ సరిపడా నీటి లభ్యత లేనందున రైతులు వరి నార్లు పోయవద్దని మండల వ్యవసాయ అధికారి శశిధర్ సూచించారు. మంగళవారం దువ్వూరు గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో ప్రభావం మార్చి 2027 వరకు కొనసాగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి సూచనల మేరకు రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తెలిపారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ధాన్యాన్ని దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ మనోహర్, వీఏఏ అనిత, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ జిల్లా సమావేశం




**మచిలీపట్నం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా మచిలీపట్నం డివిజనల్ అధికారి(ఆర్డీఓ) కె సాంబశివరావు అధ్యక్షతన కార్యాలయం లో మంగళవారం నాడు ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల క్వార్టర్ మీటింగ్(త్రై మాసిక) సమావేశం జారిగింది. ప్రధానంగా ఎస్సీ ఎస్టీ కుల ప్రజలకు సామాజిక ఇతర అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఆర్డీఓ వివరించగా అందలి విధివిధానాలు చర్చించడం జరిగింది బందరు డీఎస్పీ తరపున సీఐ అబ్దుల్ నభి వారు హాజరై అట్రాసిటీ కేసులు నమోదుచేసే విధివిధానాలు తెలియపరచగా మచిలీపట్నం తహశీల్దార్ వారు ఆధార్ కార్డు జారీ అందలి వివరాలు వివరించి వారి మేలు కోసం అభివృద్ధి అంశాలు చర్చించడం జరిగింది ఈ సమావేశంలో బందరు ఆర్డీఓ మచిలీపట్నం సీఐ ఎంపీడీఓ నార్త్ సౌత్ తహసీల్దార్ కృష్ణా జిల్లా సభ్యులు శ్రీనివాస్ వీణం సదానంద కిషోర్ తుపాకుల చంద్రశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొని సమావేశం నిర్వహించారు

## కోనేరు పనులు పరిశీలించిన ఎంపీడీవో సిహెచ్ చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కోనేరు పనులను ఎంపీడీవో చిన్న రాట్నాలు పరిశీలించారు. స్వచ్ఛ కోనేరు లక్ష్యంగా వాకింగ్ ట్రాకర్ జిమ్ సోలార్ లైట్స్ ఫల పుష్ప ఔషధ మొక్కలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వాకింగ్ ట్రాకర్ కు ఇరువైపులా జన్మదినోత్సవం పెళ్లి రోజులు తదితర కార్యక్రమాలకు గుర్తుగా చిటింగ్ బడలు వేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ పలువురు అధికారులు పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ మరియు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.
మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లోని PGRS సమావేశ మందిరంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో పౌర హక్కుల పరిరక్షణ చట్టం (PCR), ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం (PoA), మాన్యువల్ స్కావెంజింగ్ నిరోధక చట్టం (MS) అమలుపై సమీక్షించారు.
–గుడివాడ,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో బీఎల్ఏలు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం

● బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం

● కొత్త ఓటర్ల నమోదును విజయవంతం చేయాలని కొలన్ హన్మంత్ రెడ్డి పిలుపు



**బాచుపల్లి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్–2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 277 డివిజన్ మహాదేవపురం అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 278 డివిజన్ అధ్యక్షుడు దేగల సతీష్ బాబు, 291 డివిజన్ అధ్యక్షుడు బట్ట బాలకృష్ణ, 293 డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్‌లతో పాటు ఆయా డివిజన్ల ఇన్‌చార్జులు, బూత్ స్థాయి ప్రతినిధులు (బీఎల్ఏలు), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, డీసీసీ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అంకితభావంతో పనిచేసిన బీఎల్ఏలు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులను పార్టీ తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో కూడా ఇదే నిబద్ధతతో పనిచేసి కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి కార్యకర్తలు, నాయకులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును నమోదు చేయించి, ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమించాలని కోరారు.

# ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్టులకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

● చింతల్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ● ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం

**చింతల్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** శాసనసభ (అసెంబ్లీ) సమావేశాలకు హాజరుకాకుండా ప్రజాప్రతినిధులను అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చింతల్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మహిళా పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు దురుసుగా అడ్డుకుని పోలీస్ స్టేషన్లకు తరలించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా చీరపట్టి లాగడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపించాల్సి వచ్చిందని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా ఉల్లంఘిస్తూ నియంతృత్వ పాలన సాగిస్తోందని నాయకులు విమర్శించారు. ఈ అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు చింతల్ కార్యాలయం నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించొద్దు!

● ఎస్ఐఆర్ ప్రక్రియపై సూరారంలో స్థానికుల ధర్నా ● ఓటర్ల జాబితా పరిశీలనలో పారదర్శకత పాటించాలని డిమాండ్

**సూరారం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసులు, ధ్రువపత్రాల సమర్పణ విషయంలో నెలకొన్న గందరగోళాన్ని నివారించాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూరారం కాలనీలో నిరసన ధర్నా నిర్వహించారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ నేతృత్వంలో లూయిస్ బ్రెయిలీ భవన్ ఎదుట స్థానికులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో పెద్ద ఎత్తున నోటీసులు ఇస్తుండటంతో సాధారణ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ముఖ్యంగా నిరుపేదలు, నిరక్షరాస్యులు, అద్దె ఇళ్లలో నివసించేవారు, వలస కార్మికుల వద్ద పాత రికార్డులు అందుబాటులో ఉండటం కష్టమని పేర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు సమాచార నమోదులో చేసే పొరపాట్లకు ఓటర్లను బాధ్యులను చేస్తూ ఓటు హక్కు రద్దు చేయడం సరికాదన్నారు. 1987 నాటి పత్రాలు సమర్పించాలంటే ప్రస్తుతం ఆయా వ్యక్తులకు 50 నుండి 60 సంవత్సరాల వయస్సు పైబడి ఉండాలని, అంతకన్నా తక్కువ వయస్సు ఉన్నవారికి ఆ వివరాలు దొరకడం గగనమని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల వంటి ఆధారాల సమర్పణపై



అధికారుల మార్గదర్శకాలను సులభతరం చేయాలని, ప్రజల్లో నెలకొన్న సందేహాలను తక్షణమే నివృత్తి చేయాలని కోరారు. ఓటు తొలగింపు చర్యలు చేపట్టే ముందు సంబంధిత ఓటరుకు స్పష్టమైన సమాచారం ఇచ్చి, వివరణ ఇచ్చుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ఏ ఒక్క పౌరుడూ ఓటు హక్కును కోల్పోకుండా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఈ అంశంపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానికులు చంద్రశేఖర్, రాము, రామకృష్ణ, నరేందర్ రెడ్డి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

● టీపీడీఎంఏ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపిన భాగ్యరథి డిగ్రీ కళాశాల

● నిధుల జాప్యంతో ఆర్థిక సంక్షోభంలో ప్రైవేట్ కళాశాలలు: డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్







**చింతల్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు గత నాలుగు విద్యా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ (ఆర్టీఎఫ్) బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీపీడీఎంఏ ఇచ్చిన ఒకరోజు కళాశాలల బంద్ పిలుపునకు చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కళాశాల మూసివేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడారు. నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రాకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల నిర్వహణ, అద్దెలు, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది జీతాలు చెల్లించలేక తీవ్ర ఒత్తిడి నెలకొందని, ఫలితంగా విద్యా ప్రమాణాలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయడంతో పాటు భవిష్యత్తులో నిధులు సకాలంలో అందేలా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ మాట్లాడుతూ, రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బకాయిలను వెంటనే చెల్లించి కళాశాలలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీపీడీఎంఏ చేపట్టిన ఈ పోరాటానికి తమ పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారు

● అసెంబ్లీ ప్రాంగణంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకుల ధ్వజం

● ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులు ఆపాలని డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** తెలంగాణ శాసనసభ (అసెంబ్లీ) ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ 132 డివిజన్ నాయకుడు కుంట సిద్దిరాములు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ విలువలన్నింటినీ తుంగలో తొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ లోపలా, వెలుపలా కాంగ్రెస్ నేతలు అనుసరిస్తున్న తీరు అత్యంత హేయంగా ఉందని కుంట సిద్దిరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా



నిర్బంధించి, పోలీస్ స్టేషన్లలో పెట్టి తప్పుడు కేసులు బనాయిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, అక్రమ అరెస్టులకు పాల్పడినా ప్రజాపక్షాన బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, యూత్ విభాగం నాయకుడు నదీమ్ రాయ్ మరియు ఇతర బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా నినదించారు.

# నాగారం రోడ్డు, యూటర్న్ సమస్యలపై అఖిలపక్షం ఏకాభిప్రాయ తీర్మానం





**కీసర, నాగారం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీ కమిటీ హాల్‌లో నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన అఖిలపక్ష నాయకులు సమావేశమై, నాగారంలో నెలకొన్న రోడ్డు సమస్యలు, యూటర్న్ సమస్యతో పాటు పాదచారులు రోడ్డు దాటేందుకు అవసరమైన ప్రదేశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అందరూ ఏకాభిప్రాయానికి వచ్చి పాదచారులు రోడ్డు దాటేందుకు నాలుగు స్పాట్లను ఎంపిక చేసి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రోటోకాల్, నిబంధనల ప్రకారం ఈ సమస్యల పరిష్కారం కోసం డీసీపీకి, సీపీకి లేఖ అందజేయాలని అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. నాగారం ఓల్డ్ విలేజ్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు తమ రాజకీయ భేదాలను పక్కనపెట్టి ఊరి సమస్య కోసం ఒకే వేదికపైకి వచ్చి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏకాభిప్రాయంతో ముందుకు రావడం అరుదైన సందర్భం అని నాయకులు పేర్కొన్నారు. ఈ విషయంలో నాయకులందరూ ఒకే అభిప్రాయంతో ముందుకు రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష నాయకులంతా ఏకతాటిపైకి రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# పేదలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం..- పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ కాలనీకి చెందిన గజ్జ హేమ నరేందర్ రెడ్డికు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన ఒక లక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపేణా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల రాజేందర్, శ్రీధర్ రెడ్డి, యాసిన్, దేవేందర్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

–నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: సంగం ఎస్సై భోజ్యా నాయక్

**సంగం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మండలంలో గణేష్ ఉత్సవాలను భక్తి, భద్రత, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సంగం ఎస్సై భోజ్యా నాయక్ సూచించారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు పోలీసు, ఫైర్, విద్యుత్ శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని తెలిపారు. విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వాచ్‌మెన్‌ను నియమించుకోవాలని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలను నమోదు చేసి రిజిస్టర్ నిర్వహించాలని, గణేష్ విగ్రహాల వద్ద క్యూఆర్ కోడ్ ఏర్పాటు




చేయాలని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. సున్నిత ప్రాంతాలు, ప్రదేశాల్లో డీజే సౌండ్స్‌కు అనుమతి లేదని ఎస్సై స్పష్టం చేశారు. డీజే సౌండ్స్, బైక్ రేసింగ్‌లు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసులకు, ప్రజలకు పూర్తిగా సహకరించాలని ఎస్సై భోజ్యా నాయక్ కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని సూచించారు.

# ఎమ్మెల్సీ తాత మధును భర్తరఫ్ చెయ్యాలి

● గడ్డం ప్రసాద్ కు బహిరంగంగా క్షమాపణలు చెప్పించాలి ● మాల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గుజ్జుక పరుశురాం డిమాండ్






**కీసర,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలో దళిత సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నిరసన తెలిపారు. తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మంచి స్వభావం కలిగిన ప్రజా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఆయన పై బిఆర్ ఎస్ నాయకులు దూషించడం తగదని, దళిత జాతికి చెందిన సభాపతి పై దొర అహంకారంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేసి, బహిరంగంగా క్షమాపణలు చెప్పించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మాల మహానాడు సంఘం అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కీసర డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

● అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కూన శ్రీనివాస్ గౌడ్ ● భక్తులకు స్వయంగా అన్నదానం వడ్డించిన డీసీసీ ఉపాధ్యక్షుడు



**చింతల్, సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** చింతల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో పునర్నిర్మించిన నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల మహోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. నల్ల పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు, దీవెనలు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సంప్రదాయబద్ధంగా బోనాల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినందుకు ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు కూన శ్రీనివాస్ గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, నరసింహారావు తో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు ముత్యపాక నరసింహారావు, దాసరి వెంకటేష్, మేకల కుమార్, గోపాల్, పాండు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ దారులు ఆందోళన చెందవద్దు అందరికీ నమోదు చేస్తాం: సెక్రటరీ బొమ్మసాని సుభాష్

**హనుమాన్‌జంక్షన్,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** సామాజిక పింఛను ద్వారా లబ్ధి పొందేందుకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించడంతో నూతన పింఛన్ల కోసం దరఖాస్తుదారులు స్వర్ణ గ్రామ సచివాలయాల వద్ద బారులు తీరుతున్నారు. సోమవారం నుంచి నూతన పింఛన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లకు పైగా తర్వాత తొలిసారిగా కొత్త పింఛన్లకు దరఖాస్తులు ఆహ్వానించడంతో బాపులపాడు మండల వ్యాప్తంగా రెండోరోజు కూడా సచివాలయాల వద్ద రద్దీ నెలకొంది. మొదటి రోజు సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్ సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో



దరఖాస్తుల నమోదులో కొంత జాప్యం ఏర్పడింది. దీంతో ఎప్పటికప్పుడు అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా సిబ్బందికి ఎంపీడీవో త్రినాథ్ తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. కానుమోలు, పెరికీడు సచివాలయాల్లో దరఖాస్తుదారుల రద్దీ ఉన్నప్పటికీ సిబ్బంది ఎప్పటికప్పుడు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ సేవలందిస్తున్నారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి దరఖాస్తును గౌరవంగా స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి పంపిస్తున్నామని కానుమోలు పంచాయతీ కార్యదర్శి బొమ్మసాని సుభాష్‌కుమార్ తెలిపారు.

# సంక్షేమానికి పునాది వేసింది టిడిపి ప్రభుత్వం

–మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు

**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 8 (వార్తాప్రభ) :** సంక్షేమానికి పునాది వేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 181వ బూత్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఎన్టీఆర్ సంక్షేమానికి పునాది వేశారని, నేడు చంద్రబాబు దానిని అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ, బూత్ ఇన్‌చార్జ్ గంప శ్రీను, తెలుగు యువత అధ్యక్షులు మహమ్మద్ మహెబూబ్, స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# శ్రద్ధాంజలి



విజయవాడ సిపిఐ ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాట యోధుడు,
సామాజిక దోపిడీ దారుల చెర నుంచి పేద ప్రజలను రక్షించేందుకు, ప్రజల
పక్షాన నిలిచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎదుర్కొన్న ధీశాలి, యువతను
ప్రోత్సహించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసిన మహా నేత

**కామ్రేడ్ పల్లా సూర్యారావు గారి**

మృతి మాకు తీరని లోటు..
వారు నింపిన స్ఫూర్తితో వారి
ఆశయాలను సాధించే క్రమంలో
ప్రయాణిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ
ప్రజానేత కు
విప్లవ జోహార్లు అర్పిస్తూ...




CPI

## భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) - విజయవాడ

# కామ్రేడ్ పల్లా సూర్యారావు కు ఘననివాళి








ఏఐటీయూసీ, సిపిఐ కార్యకర్తగా, మార్గదర్శిగా నాలుగు
దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో బిల్డింగ్ కార్మికుల హక్కుల పరిరక్షణకై బిల్డింగ్ వర్కర్స్
యూనియన్ రాష్ట్ర నాయకుడిగా, అణగారిన అభాగ్యులను ఆదుకుంటూ, నిరంతరం
శ్రమించిన "మహా నేత". కామ్రేడ్ పల్లా సూర్యారావు మృతి మాకు తీరనిలోటు. వారి
ఆశయ సాధనకు , వారి చూపిన బాటలో ప్రయాణిస్తూ......
పేద వర్గాలకు బిల్డింగ్ కార్మికులకు అండగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేస్తూ.....

**కామ్రేడ్ సూర్యారావు గారికి**

విప్లవ జోహార్లు.......

CPI

## విజయవాడ బిల్డింగ్ & కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) - విజయవాడ





# పేదల, కార్మిక, కర్షక వర్గాల అభివృద్ధి ధ్యేయంగా అనుక్షణం తపనపడిన పల్లా సూర్యారావు గారి చిరు జ్ఞాపకాలు..




















Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188